ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
బుధవారం 19, ఏప్రిల్ 2023 16 పేజీలు





2లో...

## మెడికల్ కళాశాల ఏర్పాటుతో జిల్లా ప్రజల కల సాకారం : మంత్రి పువ్వాడ

ఖమ్మం కార్పొరేషన్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:
ఖమ్మం జిల్లాకు మెడికల్ కళాశాల కోసం నేషనల్ మెడికల్ కమిషన్ అనుమతిని మంజూరు చేయడంపై రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. మెడికల్ కళాశాల ఏర్పాటుతో

### రంజాన్ వేళలు

ఇఫ్తార్
సా॥ 06 : 35
సహర్
ఉ॥ 04 : 30



# ఆ.. 45 లక్షలు ఎక్కడ?



2 లో..

- పాపపు సొమ్ములోనూ ప్రజా ప్రతినిధి కక్కుర్తి
- లైగింక వేధింపుల కేసు నీరు గార్చేలా రాయభేరాలు
- నిందితుని నుండి రూ. 45 లక్షలు వసూలు
- పాపంలో పాలు పంచుకున్న పలువురు ఖాకీలు
- కూపీ లాగుతున్న పోలీస్ అధికారులు

ఆ రూ.45 లక్షల వ్యవహారం ఆ మండలంలో రచ్చరచ్చగా మారింది. ఓ కేసును నీరు గార్చే ఈ వ్యవహారంలో స్వయంగా ఓ నియోజకవర్గ స్థాయి ప్రజాప్రతినిధి కీలకపాత్ర పోషించడంతో రాజకీయంగా కూడా తీవ్ర చర్చకు దారి తీసింది. నిందితునికి బాధిత కుటుంబానికి నడుమ రాజీ కుదిర్చి కేసు తీవ్రతను తగ్గించడానికి చేసిన ప్రయత్నం బెడిసి కొట్టడంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. న్యాయపరమైన చిక్కుల నేపథ్యంలో చివరి నిమిషంలో పోలీసులు కేసు కట్టాల్సిరాగా విచారణ సమయంలో న్యాయం జరుగుతుందని ఆ నగదును సదరు ప్రజాప్రతినిధి దగ్గరే ఉంచుకున్నారు. అయితే ఆ నలభై ఐదు లక్షల్లో ఇప్పటికే సగభాగం వాటాలుగా పోగా అసలు బాధితులు నోరువిప్పడంతో భాగోతం బట్టబయలైంది. సదరు ప్రజాప్రతినిధితో పాటు ఈ పాపంలో పాలుపంచుకున్న ఖాకీలపై కూడా రహస్య విచారణ జరుగుతోంది.

ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం

### మా భూమి విషయంలో రక్షక భటులు..

# జోక్యం ఎందుకు.?



2 లో..

- భూమిని ఇవ్వమంటే అధికారులు బెదిరిస్తున్నారు
- పేదోళ్ల పొట్టకొడుతున్న అధికారులు
- అక్రమ దారులకు అండగా ఉంటున్న అధికారులు
- బంగారుజాల ఆదివాసీల గోడు పట్టించుకోండి సారూ..

పాల్వంచ, ప్రభాతవార్త:
పాల్వంచలోని బంగారుజాల ఆదివాసీ భూమి విషయంలో కొందరు అధికారులు జోక్యం పెరిగిపోతోంది.. బంగారుజాలకు చెందిన తాటి వెంకటరమణ భర్త రాములు సర్వే నంబర్ 999లో తన భూమిని అన్యాయంగా ఆక్రమించుకున్నాడని మౌన పోరాటం చేస్తున్నా అధికారులకు పట్టడం లేదు. తన గోడు భూ మాత చూసి కన్నీరు మున్నీరుగా విలపించి ఉంటుందేమో అన్నట్లుగా తన భూమిని తనకే ఇవ్వాలంటూ సదరు వ్యక్తి ఆక్రమించుకున్న తన భూమిలోనే పోరాటానికి దిగింది. అసలు గొడవలు ఏమీ జరగకపోయినా అధికారులు వారిని పిలిపించి బెదిరింపులకు పాల్పడుతున్నారు.

"నాణ్యతలో రాజీలేదు...
ధరలో సాటిరాదు..."
కొన్ని బంధాలు నిలుస్తాయి తరతరాలుగా
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంస్థ ఉత్పాదన





గత 26 ఏళ్లుగా అక్షర పోరాటం చేస్తూ
27వ వసంతంలోకి అడుగిడుతున్న
జాతీయ తెలుగు వార్త దినపత్రికకు
వార్షికోత్సవ శుభాకాంక్షలు...

వార్త 27వ వార్షికోత్సవం 2023

Vijaya
HYDERABAD
REFINED SUNFLOWER OIL
REFINED RICE BRAN OIL
REFINED RICE BRAN OIL
RBD PALMOLIEN OIL
PREMIUM GINGELLY OIL
PURE COCONUT OIL

For Consumer Feedback - Tel.: 040-23235501/02 |e-mail: tsoilfed@gmail.com | website: www.tsoilfed.com

# ఆ 45 లక్షలు ఎక్కడ ?

(మొదటి పేజీ తరువాయి..)

కొత్తగూడెం డివిజన్‌లోని ఓ మండలంలో ఐటీవల ఓ లైంగిక వేదింపుల కేసు నమోదు అయింది. ఈ కేసులో నిందితుడిగా ఉన్న వ్యక్తి సమాజంలో మంచి పేరున్న కుటుంబానికి చెందినవాడు కావడంతో ఈ కేసు నుండి బయటపడేందుకు ప్రయత్నాలు ప్రారంభించాడు. కఠినతరమైన నిబంధనలు ఉన్న ఈ కేసు నుండి బయటపడేయటం రాజకీయ పలుకుబడి ఉన్న వ్యక్తులకే సాధ్యమవుతుందని భావించి ఖమ్మం జిల్లాకు చెందిన ఓ నియోజకవర్గస్థాయి ప్రజాప్రతినిధిని ఆశ్రయించాడు. సాయం అడిగిందే తడవుగా అభయం ఇచ్చిన ఆ ప్రజాప్రతినిధి ఈ కేసుకు సంబంధించిన ఓ ఫిక్స్‌డ్ రేట్ కూడా కట్టేశాడు. సదరు ప్రజాప్రతినిధి సహకారంతోనే అక్కడ పోస్టింగ్ పొందిన ఓ పోలీస్ అధికారి నిందితునికి సహకరించేలా ఇంకో ఇద్దరు పోలీస్ అధికారులను కూడా కూడగట్టుకున్నాడు. అందుకు సంబంధించిన వాటాలను కూడా పంచుకున్నారు. ఈ కేసును నీరుగారుస్తున్నారని పసిగట్టిన ఓ వ్యక్తి న్యాయపరమైన మార్గాన్ని ఎంచుకోవడంతో ఉలిక్కిపడ్డ సదరు పోలీసులు తూచ్ అంటూ ఆగమేఘాల మీద నిందితుడిపై కేసు నమోదు చేశారు. కాగా తనకు జరిగిన మోసంపై నిందితుడు భగ్గుమనడంతోపాటు ఈ వ్యవహారం జిల్లా స్థాయిలో ప్రముఖ నేతల దృష్టికి కూడా తీసుకెళ్లాడు. దీంతో అతని కుటుంబాన్ని శాంతపరచడానికి సదరు నియోజకవర్గస్థాయి ప్రజాప్రతినిధి ఈ కేసు నుండి అతన్ని బయటపడేలా మరో మార్గాన్ని తన ఉప్పు తిన్న పోలీసులకు ఉపదేశించాడు. విచారణలో ఈ కేసు పోయేలా చేస్తామని నిందితుడి తరుపు ప్రముఖులుగా ఉన్న వ్యక్తులకు నచ్చజెప్పారు.

అంతటితో ఆ పంచాయతీ ముగిసి పోయిందన్న సమయంలో అసలు బాధితులు తమ వాటా కోసమై పట్టుబట్టారు. అడ్వాన్స్‌లు కాకుండా అనుకున్నట్లుగా పూర్తి నగదు కావాలని పట్టుబట్టారు. ఈ వ్యవహారం ఇలా గ్రామస్థాయి నుండి మండల స్థాయికి, ఆ తర్వాత జిల్లా స్థాయికి చేరడంతో ఈ రూ. 45 లక్షల వ్యవహారం ఇప్పుడు రచ్చరచ్చగా మారి పోలీస్ ఉన్నతాధికారుల వరకు వెళ్లింది. ఈ వ్యవహారంలో ఇప్పటికే శాఖపరమైన విచారణ ఆరంభమైనట్లు తెలుస్తోంది. దీంతో కేసు మాఫీ మాట ఎలా ఉన్న సదరు ప్రజాప్రతినిధి సెటిల్‌మెంట్ పార్టీ పెద్దల వరకు చేరగా ఈ పాపంలో పాలుపంచుకున్న పాపానికి సదరు పోలీసులు చర్యలు ఎదుర్కోవలసిన పరిస్థితి ఏర్పడింది.

# మా భూమి విషయంలో రక్షక భటుల జోక్యం ఎందుకు?

(మొదటి పేజీ తరువాయి..)

ఇదేమిటి సార్.. అది మా భూమి అని చెప్పినా వినడం లేదు. అంటే డబ్బులున్నోళ్లకు ఒక న్యాయం... లేనోళ్లకు ఒక న్యాయమా.! అంటూ పలువురు ప్రశ్నించారు. డబ్బులుంటే చట్టం కూడా చుట్టంలా మారిపోతుందని ఈ సంఘటనను చూస్తేనే అర్థమవుతోంది. భూ అక్రమ దారులకు అన్ని శాఖల అధికారుల అండదండలు, ఫుల్ సపోర్టు ఉండటం వల్లనే ఇలా అక్రమాలకు పాల్పడుతూ దర్జాగా కబ్జా చేసుకుంటున్నా ఎవరూ అడగటం లేదు. పేదలు అడ్డు తిరిగితే అధికారులను ఉసిగొల్పి వారు మరలా ఆ భూమిలో రాకుండా అసలు వారు ఆ భూమి యజమానులే కానట్లుగా కాగితాలు సృష్టిస్తూ మోసాలకు పాల్పడుతున్నాడు. పాల్వంచ మండలంలోని బంగారుజాలకు చెందిన ఆదివాసీలు ప్రతీ రోజులానే పాల్వంచ రెవెన్యూ సర్వే నంబర్ 999లో సబ్ డివిజన్ 999/156, 999/157 విస్తీర్ణం 10 ఎకరాలు గల భూమిలో సాగు చేస్తున్న సమయంలో సుమారు 11.30 గంటల సమయంలో పాల్వంచ ఠాణా నుంచి ఇద్దరు సిబ్బంది వచ్చి మా సార్ చెప్పారు మీ స్టేషన్‌కు రావాలని చెప్పారు. ఆ సమయంలో తాము గొడవలేకపోయినా మీరెందుకు వచ్చారని ప్రశ్నిస్తే... భూ వివాదంలో మీరెందుకు జోక్యం చేసుకుంటున్నారని అడిగితే ఇది పెద్దసార్ ఆర్డర్... మీరు తప్పకుండా రావాలంటే హుకుం జారీ చేశారు. అయితే ఆదివాసులు వేసుకున్న స్థిర నివాసాన్ని పోలీస్ కానిస్టేబుల్ దగ్గరుండి కూల్చి వేయించారు. గతంలో పాల్వంచ పట్టణ ఠాణా నుంచి సదరు భూమి విషయంలో ట్రెస్ పాస్ కేసు పెట్టడం జరిగింది. అనంతరం సదరు భూమి ఆదివాసులపట్టా పాస్ బుక్స్ కూడా సదరు అధికారికి ఇచ్చారు. కానీ ఇంత వరకు కేసు నమోదు చేయలేదు. అని సదరు కానిస్టేబుల్‌ని ప్రశ్నించగా... భూమిని ఆక్రమించిన వ్యక్తిని పిలిపించి మాట్లాడారని, ఇలాఎన్ని రోజులు గడిచినా ఎన్ని ఫిర్యాదులు ఇచ్చినా మీ భూమి మీకు రాదు... ఆక్రమించిన వాడు డబ్బులున్నోడు. మీరు ఏం చేసినా ఏం కాదు అంటూ చెప్పడం ఆశ్చర్యానికి గురి చేస్తోంది.

అయితే తక్షణమే ఆక్రమించిన వ్యక్తితో పాటు అతని అనుచరులపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని తాటి వెంకటరమణ, ఆమె కుటుంబ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు. సర్వే నంబర్ 999లో నెలకొన్న భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేకుంటే జిల్లా వ్యాప్తంగా ఆదివాసీలంతా కలిసి ధర్నాలు చేయడం తప్పదని ఆదివాసీ రాష్ట్ర సంఘం ఉపాధ్యక్షుడు బాడిశ బిక్షం, సోయం సత్యనారాయణలు డిమాండ్ చేశారు.

# ధాన్యం కొనుగోలుకు పకడ్బందీ చర్యలు



## జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

ధాన్యం కొనుగోలుకు పకడ్బందీ చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో గ్రామీణాభివృద్ధి సంస్థ, ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై శిక్షణ కార్యక్రమం డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. సమావేశంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్‌తో కలిసి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోలుకు పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఇప్పటికే సంబంధిత సిబ్బందికి సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలో ఐకేపీ ఆధ్వర్యంలో 111 సహకార శాఖ ఆధ్వర్యంలో 89కేంద్రాల నిర్వహణకు ఆదేశాలు జారీచేశామని, వెంటనే కేంద్రాలను ప్రారంభించాలని సంబంధిత విభాగాల సిబ్బందిని ఆయన ఆదేశించారు. ఈసందర్భంగా డీపీఎంలు, ఏపీఎంలు, కమ్యునిటి కోఆర్డినేటర్లు, సీసీ కొనుగోలు కేంద్రంలో ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం మౌలిక వసతులు కల్పించాలని తాగునీరు,మరుగుదొడ్లు, టెంట్లు, కుర్చీలు,కరెంటు,గన్నీ సంచులు, తేమశాతం కొలిచే యంత్రాలు, అన్ని రిజిష్టర్లు అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలులో ఎలాంటి ఇబ్బందులు ఏర్పడినా సంబంధిత నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ధాన్యం తేమశాతం సరిచూసుకుని టోకెన్లు ఇవ్వాలని కొనుటోలు చేసిన ధాన్యానికి సంబంధించిన రశీదులు రైతులకు ఇవ్వాలని,ఆన్‌లైన్ ప్రొక్రూట్మెంట్ మేనేజ్మెంట్ సిస్టమ్ ద్వారా రైతు వివరాలు నమోదు చేయాలన్నారు. ధాన్యం రవాణా చేయు విషయంలో వాహనాలు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. సెంటర్లలో వైద్యశిబిరాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు విషయంలో ఇప్పటికే పలుదఫాల్లో నిర్వాహకులకు శిక్షణ ఇవ్వడం జరిగిందని మరొక్కసారి ఈరోజు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో అన్ని విభాగాల సిబ్బంది కలిసి సమన్వయంతో పనిచేసి ధాన్యం కొనుగోలు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ జి.రాంరెడ్డి, డీసీఎస్‌వో ఎం.రోజారాణి, డీఏవో వినోద్‌కుమార్, డీఎంవో నాగేశ్వర శర్మ, డీఎం సివిల్‌సప్లయ్ సంధ్యారాణి, ఏపీడీ నూరుద్దీన్, డీపీఎంలు, ఏపీఎంలు, సీసీలు సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలలో మంత్రి ఆకస్మిక తనిఖీ

మహబూబాబాద్, ఏప్రిల్18, ప్రభాతవార్త

మహబూబాబాద్ జిల్లాకేంద్రంలోని గిరిజన గురుకుల బాలుర పాఠశాలలో రాష్ట్ర స్త్రీశిశుసంక్షేమశాఖ మంత్రి సత్యవతిరాథోడ్ మంగళవారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. తొలుత నేరుగా విద్యార్థుల వద్దకు వెళ్లి ఉపాధ్యాయులు బోధిస్తున్న తీరును అడిగి తెలుసుకున్నారు. కష్టపడి చదివి మంచి మార్కులు సాదించాలని, ప్రభుత్వం అన్నిరకాల సౌకర్యాలను కల్పిస్తుందని అన్నారు. విద్యార్థుల్లో ఆత్మస్థైరం పెంపొందించే విధంగా బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. సిఎం కేసీఆర్ బడుగు,బలహీన వర్గాల పిల్లలకు ఉచితంగా భోజన వసతితో పాటు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా గురుకులాలను ఏర్పాటు చేశారన్నారు. ఒక్కో విద్యార్థికి ఏటా రూ.1.25లక్షలు ఖర్చుచేస్తూ కార్పోరేట్‌స్థాయి స్థాయి విద్యను అందించడం జరుగుతుందన్నారు. సిఎం కేసీఆర్ గిరిజనుల సంక్షేమానికి పెద్దపీట వేశారన్నారు. 6శాతం ఉన్న గిరిజన రిజర్వేషన్‌ను 10శాతానికి పెంచడంతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరిగాయన్నారు. మంత్రి వెంట జెడ్పిచైర్మన్ ఆంగోతు బిందు, ఇతర అధికారులు ఉన్నారు.

# మెడికల్ కళాశాల ఏర్పాటుతో జిల్లా ప్రజల కల సాకారం : మంత్రి పువ్వాడ

(మొదటి పేజీ తరువాయి..)

జిల్లా ప్రజల కల సాకారం అయ్యిందని, ముఖ్యమంత్రి కేసీఆర్, వైద్యారోగ్యశాఖ మంత్రి హరీష్‌రావులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ విద్యాసంవత్సరం నుండే ప్రభుత్వ మెడికల్ కళాశాల తరగతులు నిర్వహించేందుకు 100 సీట్లతో నేషనల్ మెడికల్ కమీషన్ లెటర్ ఆఫ్ ఇంటెంట్‌ను ఇప్పటికే విడుదల చేసిందని, నేడు అనుమతులను మంజూరు చేయడం సంతోషంగా ఉందన్నారు. తరగతులు ప్రారంభం కానున్న నేపథ్యంలో వైద్య విద్యార్థులకు, ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

# నల్లాలు బంద్... ట్యాంక్ నీళ్లకు లైన్

గూడూరు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త



తమ తండాలో వారం రోజులుగా నల్లాలు రావడం లేదంటూ ఏకంగా మిషన్ భగీరథ ట్యాంకు వద్దనే నీళ్లకోసం లైన్ కడుతున్నారు ఆ తండావాసులు. మండలంలోని పొనుగోడు శివారు టేకులతండా వద్ద ఈ పరిస్థితి వెలుగు చూసింది. తండాలోని నల్లాల ద్వారా నీరు రాకపోవడంతో సమీపంలోని భగీరథ ఓహెచ్‌ఎస్‌ఆర్ వద్దకు వెళ్లి తండావాసులు నీళ్లు తెచ్చుకుంటున్నారు. అదికూడా భగీరథ వాటర్‌మన్ ఔదార్యంతో ఈ సౌలభ్యం పొందుతున్నారు. నీళ్ల ట్యాంకు వద్ద తండావాసులు నీళ్లు పట్టుకుంటున్న దృశ్యం మంగళవారం ఆ మార్గంలో వెళుతున్న విలేకరుల దృష్టిని ఆకర్శించింది. దగ్గరికి వెళ్లి విశయం తెలుసుకోగా నల్లాల ద్వారా తమకు వారం రోజులుగా నీళ్లు రావడంలేదని, తమ గోడు ఎవరు పట్టించుకోవడం లేదని అక ౖడున్న మహిళలు వాపోవడం గమనార్హం. వాటర్‌మన్ ఓహెచ్‌ఎస్‌ఆర్‌ను శుభ్రం చేసేందుకు అక ౖడికి రావడాన్ని గమనించిన తండావాసులు ఒక్కసారిగా బిందెలు, బకెట్లతో ఓహెచ్‌ఎస్‌ఆర్ వద్దకు పరుగులు తీసారు. వాటర్‌మన్ నీళ్లు విప్పడంతో వాటిని పట్టుకున్నారు. భగీరథఅధికారులు...జర పట్టించుకోండి...వేసవి ప్రతాపం ఇంకా ముందుముందే ఉంది...గ్రామాలలో ప్రజల గొంతెండకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది సుమా!

# మంత్రి శ్రీనివాస్ గౌడ్ కు ఘన గారికి స్వాగతం

## డివిజన్ డీఆర్ఎస్ యూత్ ఆధ్యక్షులు వల్లాల శ్రీకాంత్ గౌడ్

హసన్ పర్తి, ప్రభాతవార్త ఎఫ్రిల్ 18:

తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్, క్రీడలు యువజన సాంస్కృతిక శాఖ మంత్రివర్యులు డావి శ్రీనివాస్ గౌడ్ వరంగల్ పర్యటనలో భాగంగా వారిని 66వ డివిజన్ బిఆర్ఎస్ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు వల్లాల శ్రీకాంత్ గౌడ్, జై గౌడ్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చిర్ర సుమన్ గౌడ్, జై గౌడ సంఘం నాయకులు బొమ్మెర వంశీ గౌడ్, చిర్ర శ్రీనివాస్ గౌడ్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

# వార్త కథనానికి స్పందించిన విద్యుత్ అధికారులు

వేలేరు, ప్రభాతవార్త ఎఫ్రిల్ 18:



వార్త కథనానికి స్పందించిన విద్యుత్ అధికారులు మల్లికుదుర్ల గ్రామంలో మంగళవారం మరమత్తులు చేపట్టారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్ల సోమవారం మల్లికుదుర్ల గ్రామంలో మోటుర్ పైపులు, మొక్కజొన్న, గడ్డివాము దగ్ధవాము విషయం విధితమే. ప్రాణాపాయం వాటిల్లక ముందే అధికారులు అప్రమత్తం అయ్యారు. కరెంట్ వైరు లూప్ తో వేలాడుతున్న ప్రతీ చోట కొత్త పోల్స్ వేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఈ, ఏడి మాట్లాడుతూ రైతులకు వ్యవసాయ బావుల వద్ద ఎలాంటి సమస్యలు ఉన్నా గ్రామాలలో లైన్మెన్ స్పందించకపోతే, మాకు ఫెన్ చేసి సమస్యలు తెలుప వచ్చన్నారు. వర్షాకాలం వచ్చేసరికి రైతులకు ఇలాంటి ప్రాణహాని, ఆస్తి నష్టం జరగకుండా కరెంటు వైర్లు లూజ్ ఉన్న దగ్గర ఐడెంటిపై చేసి దాదాపు 500 కరెంటు పోల్స్ నుటుతామని ఏడి రాజు, ఏఈ కుమారస్వామి తెలిపారు.

# ఐకేపీ వీఓఏలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి



**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :** ఐకేపీ వీఓఏలు తమన్యాయమైన డిమాండ్ల సాధన కోసం నిరవధిక సమ్మెను సీఐటీయూ జిల్లా నాయకులు అబ్దుల్ నబి, తాళ్లూరి కృష్ణలు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ వీఓఏలు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ నిరంతరం ప్రజల ఆర్థిక స్థితిగతులను మెరుగు పరిచేందుకు కృషి చేస్తున్నారని, వారికి ప్రభుత్వం కనీస వేతనం ఇవ్వకుండా వెట్టి చాకిరీ చేస్తుందని అన్నారు. నివధిక సమ్మెలో కూర్చున్న వీఓఏలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీ వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ఆన్‌లైన్ గ్రేడింగ్‌తో సంబంధం లేకుండా వీవోఏ వ్యక్తిగత ఖాతాలో గౌరవ వేతనం ఇవ్వాలని, సెర్ప్ నుంచి ఐడీ కార్డులు ఇవ్వాలని, రూ.10 లక్షల బీమా, ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అర్హత ఉన్న వారికి సీసీలుగా ప్రమోషన్ కల్పించాలని, ఏ నెల వేతనం ఆ నెల వ్యక్తిగత ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల కమిటీ అధ్యక్షురాలు నవ్య, కార్య నిర్మాణ అధ్యక్షులు పాపారావు, ప్రధాన కార్యదర్శి మోతీలాల్, కార్యదర్శి వసంతరావు, కోశాధికారి నీలాబాయి, ప్రమీల, సుల్తానా, పృద్వి, అంగన్‌వాడి టీచర్స్ అండ్ హెల్ఫర్స్ యూనియన్ సీఐటీయూ నేతలు జిల్లా అధ్యక్షురాలు ఈసం వెంకటమ్మ, ఇల్లెందు ప్రాజెక్టు అధ్యక్ష, కార్యదర్శులు రాంబాయి, కె.మరియ, కోశాధికారి ఫాతిమా, ఐద్వా మండల కార్యదర్శి ఆలేటి సంధ్యలు పాల్గొన్నారు.

## కంటి వెలుగులో సేవలందిస్తున్న వారికి వేతనాలు మంజూరు



**కామేపల్లి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా కంటి వెలుగు సేవలందిస్తున్న కారు డ్రైవర్లు, కాంట్రాక్టు ఉద్యోగుల వేతనాలను మంజూరు చేయాలని 10రోజుల క్రితం ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ జాతీయ కోశాధికారి భట్టు వెంకన్న, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ రాష్ట్ర సాంస్కృతిక శాఖ కార్యదర్శి భట్టు నాగేశ్వరరావు రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావుకి విన్నవించడం ద్వారా వెంటనే స్పందించిన మంత్రి రాష్ట్రంలో కంటి వెలుగులో సేవలందిస్తున్న వారందరికీ వేతనాలను మంజూరు చేశారు. మంత్రికి విఎన్ బ్రదర్స్ ప్రత్యేక ధన్యవాదాలు మంగళవారం తెలిపారు. కంటి వెలుగు సేవలు 5నెలలకు పరిమితం కాకుండా పూర్తి స్థాయిలో కొనసాగించాలని, నిత్యం ప్రమాదపు అంచుల్లో ప్రజలకు సేవలు అందిస్తున్న కారు డ్రైవర్లకు 10లక్షల భీమా సౌకర్యం కల్పించాలని, తలసేమియా చికిత్స ఎండోక్రనాలజీ లాంటి ప్రాణాంతక వ్యాధులతో బాధపడుతున్న పిల్లలు, పెద్దలు, రోగులందరికీ మెరుగైన వైద్యం, జీవన భృతి పెన్షన్ నెలకు రూ.5వేలు మంజూరు చేయాలని మంత్రి దృష్టికి తీసుకవెళ్లారు. మీరు నిజమైన సేవకులని కొనియాడుతూ మంత్రి శాలువాతో విఎన్ బ్రదర్స్ ను సన్మానం చేసి అభినందనలు తెలిపారు. ఆయా సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని సానుకూలంగా స్పందించారని విఎన్ బ్రదర్స్ తెలిపారు.

## సబ్ జైలుకు వాసవిక్లబ్, లీగల్ సెల్ రిఫ్రిజరేటర్ వితరణ



**సత్తుపల్లి,ఏప్రిల్ 18,ప్రభాతవార్త:** సత్తుపల్లి సబ్ జైలులో వాసవి క్లబ్ సత్తుపల్లి గ్రేటర్ మరియు మండల లీగల్ సర్వీసెస్ వారి సంయుక్త ఆధ్వర్యంలో సబ్ జైలులో సోమిశెట్టి శ్రీధర్ సహకారంతో రిఫ్రిజరేటర్‌ను మంగళవారం అందజేయడం జరిగింది. అదే విధంగా వేసవి తాపం దృష్ట్యా దాహార్తిని తీర్చేందుకు అడిషనల్ సెషన్స్ కోర్టు గేటు వద్ద మరియు పాత సెంటర్‌లో మంచినీటి చలివేంద్రాలను మెజిస్ట్రేట్ శివరామ్ ప్రసాద్ మరియు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ జిల్లా గవర్నర్ దోసపాటి వెంకటేశ్వరరావులచే చలివేంద్రాలను ప్రారంభిచడం జరిగింది. వాసవి సురక్ష పథకం కింద సభ్యులైన నంబూరి భరత లక్ష్మి ఇటీవల మృతి చెందగా, ఆ కుటుంబ సభ్యులకు వాసవి క్లబ్ గవర్నర్ దోసపాటి వెంకటేశ్వరావు రూ. 1 లక్ష చెక్కును అందజే యడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెజిస్ట్రేట్ అరుణ కుమారి, శ్రావణ స్వాతి, ఆయుష్య శర్మ, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అడిషనల్ ట్రెజరర్ పొలిశెట్టి శివకుమార్, జిల్ల గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు, వందనపు సత్యనారాయణ, పట్టణ టీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మల్లూరు అంకం రాజు, వాసవి క్లబ్ జిల్లా కార్యవర్గ సభ్యులు మొరిశెట్టి సాంబశివరావు, గుండు ఉమా మహేశ్వరరావు, వంటిపల్లి ఆదినారాయణ, వేముల విశ్వనాథం, అడపా సత్యనారాయణ, కంచర్ల రమేష్, వేముల సత్యనారాయణ, రతికంటి గిరి గోవర్ధన్, రిజీయన్ చైర్మన్ ఏపూరి పురుషోత్తమరావు, రీజియన్ సెక్రటరీ బోగవల్లి రాంబాబు, జోన్ చైర్మన్ సోమిశెట్టి శ్రీధర్, కార్యదర్శి గుడిమెఎట్ల ప్రసాద్, కోశాధికారి వనమా నరేష్, చిట్లూరి నారాయణ గుప్త, గన్నవరపు చరణ్, వంటిపల్లి కిషన్, అనీల్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో పండితాపురం బిఎస్ఆర్ అధ్యక్షులు భాస్కర్‌రావు మృతి



**కామేపల్లి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:** కామేపల్లి మండలం పండితాపురం బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు అర్వపల్లి భాస్కం రావు మంగళవారం జరిగినరోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఖమ్మం ఎమ్మెల్సీ, జిల్లా పార్టీ అధ్యక్షుడు తాత మధుసూదన్, ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ హరిసింగ్ నాయక్ భాస్కర్‌రావు ఇంటికి వెళ్ళి వారి పార్థివదేహానికి పూలమాల వేసి నివారళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ధనియాకుల హన్మంతరావు, జిల్లా నాయకులు ఆంతోటి అచ్చయ్య, మూడ్ కృష్ణప్రసాద్ నాయక్, మల్లెంపాటి శ్రీనివాస రావు, కొమ్మినేని శ్రీనివాస్ రావు, సొసైటి చైర్మెన్ తీర్థాల చిదంబరావు, సర్పంచులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అదే విధంగా భాస్కర్‌రావు పార్థివదేహానికి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబుయాదవ్, టిడిపి రాష్ట్ర నాయకులు తోటకూరి శివయ్య నివాళ్లు అర్పించారు.

## నేడు దివ్యాంగులరుణాల కోసం ఎంపికలు

**మధిర,ఏప్రిల్18ప్రభాతవార్త**

2022-23 సం.రానికి దివ్యాంగుల స్వయం ఉపాధిపథకం కింద రుణాలను పొందేందుకు ఆన్‌లైన్‌లో దరకాస్తులు చేసుకున్న అభ్యర్థులకు బుధవారం మున్సిపాలిటీ కార్యాలయ ఆవరణలో ఎంపిక ప్రక్రియను నిర్వహించడం జరుగుతుందని కమీషనర్ అంబటిరమాదేవి తెలిపారు. వారివారి ధృవీకరణపత్రాలను, ఆధార్‌కార్డు, పాస్‌ఫోటోలను తీసుకుని హాజరుకావాలని ఆమె కోరారు.



# నేరాలు-దారుణాలు

## పోలీస్ కమీషనర్‌ను కలిసిన సింగరేణి జీఎం



**ఇల్లెందు, ప్రభాతవార్త :** సింగరేణి ఇల్లెందు ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేమురాజు, ఖమ్మం పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్ వారియర్‌ను మంగళవారం ఖమ్మంలో మర్యాధపూర్వకంగా కలిశారు. సింగరేణి ఇల్లెందు ఏరియాలోని 21 ఇంక్లైన్ భూగర్భగనిని ఉపరితలగనిగా మార్చడం, జవహర్ గని 5 ఉపరితలగని విలీనంకు సంబంధించి, ఈనెల 29న ఉసిరికాయలపల్లి గ్రామం, శాంతినగర్‌లో గల తెలంగాణ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలురపాఠశాలలో నిర్వహించే పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ సభ వివరాలను జీఎం పోలీసు కమీషనర్‌కు వివరించారు. ఆయన వెంట సీనియర్ సెక్యూరిటీ అధికారి అంజిరెడ్డి ఉన్నారు.

## కాటయ్యకు బిఆర్ఎస్ నాయకుల నివాళులు



**వైరా, ఏప్రిల్18,ప్రభాతవార్త:** సిరిపురం గ్రామంలో తాటి కాటయ్య నిన్న అకాల మరణం చెందారు. వారి భౌతిక ఆయన సందర్శించి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వైరా మండల బిఆర్ఎస్ పార్టీ కోర్ కమిటీ సభ్యులు, వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బిడికె.రత్నం, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, జిల్లా పార్టీ నాయకులు మచ్చా వెంకటేశ్వరరావు (బుజ్జి) నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మట్టూరి నాగేశ్వరరావు, మోరంపూడి మధు, తాటి శ్రీను, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## డీసీఎం కంటైనర్‌ను ఢీకొన్న ఆర్టీసీ బస్సు

### 8 మంది ప్రయాణీకులకు గాయాలు


**అశ్వాపురం,ఏప్రిల్18,ప్రభాతవార్త.** డీసీఎం కంటైనర్‌ను ఆర్టీసీ బస్సు ఢీకొన్న ప్రమాదంలో 8మంది ప్రయాణీకులు గాయపడిన సంఘటన మంగళవారం మధ్యాహ్నం




మొండికుంట సమీపంలోని పెద్దకాలువ వద్ద జరిగింది. ప్రత్యక్షసాక్షుల కథనంమేరకు మణుగూరు నుండి ఖమ్మం వెళ్తున్న ఆర్టీసీబస్సు డ్రైవర్ పెద్దకాలువ వద్దవున్న రోడ్డుపైవున్న గుంతలను తప్పించేక్రమంలో ఎదురుగా వస్తున్న డీసీఎం కంటైనర్‌ను ఢీకొన్న ఘటనలో బస్సులో ప్రయాణిస్తున్న 8మంది ప్రయాణీకులకు గాయాలయ్యాయి. వారిలో ముగ్గురికి తీవ్రగాయాలైనట్లు, ఐదుగురికి స్వల్ప గాయాలైనట్లు తెలిపారు. ప్రయాణీకులు ఎక్కే బస్సు ప్రధానద్వారం కంటైనర్‌ను ఢీకొన్నప్పుడు మూసుకుపోవడంతో, అదే సమయంలో అటుగా వెళ్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకుడు బట్టా విజయ్‌గాంధీ, మరికొందరి సహాయంతో బస్సు అత్యవసరద్వారం నుండి ప్రయాణీకులను కిందికి దింపే సమయానికి పోలీసులు రావడంతో ఎస్సై జితేందర్ పోలీస్‌వాహనంలో క్షతగాత్రులను భద్రాచలం తరలించారు. గాయపడినవారిలో బీటీపీఎస్ ఉద్యోగి మునీందర్, జ్యోత్స్న పాల్వంచకు టికెట్ తీసుకున్నట్లు తెలిపారు. తహశీల్దార్ ఎం.ఎ రాజు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ప్రమాదవార్త తెలుసుకున్న ప్రభుత్వవిప్, రేగా కాంతారావు క్షతగాత్రులకు మెరుగైన వైద్యసేవలందించాలని వైద్యాధికారులను చరవాణిలో ఆదేశించినట్లు సమాచారం.




# క్రీడాకారులను సన్మానించిన జిల్లా ఫారెస్ట్ అధికారి



భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:

భద్రాచలం అంబేద్కర్ సెంటర్‌లో గల సిటీ స్టైల్ జిమ్‌కు చెందిన ముగ్గురు జాతీయ స్థాయి క్రీడాకారులను మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఐఎఫ్ఎస్ లక్ష్మణ్ రంజిత్ నాయక్ కొత్తగూడెంలోని తన కార్యాలయానికి పిలిపించుకొని మహంతి వెంకటకృష్ణాజి(సుధా జ్యూవెలర్స్ అధినేత), ఎండి అబ్బాస్, గాలి రామ్మోహన్‌రావులను వీరందరిని తయారు చేసిన భద్రాచలం సిటీ స్టైల్ జీమ్ కోచ్ జీవి రామిరెడ్డిని ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా లక్ష్మణ్ రంజిత్ నాయక్ మాట్లాడుతూ.. 70 సంవత్సరాలు వయసున్నటువంటి క్రీడాకారులను చూచి యువత నేర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అభిప్రాయపడ్డారు. అంతేకాకుండా ఈ క్రీడలు మానసిక ఒత్తిడిని తగ్గించడమే కాకుండా శారీరక దృఢత్వాన్ని పెంచుతాయని, డాక్టర్ దగ్గరకు కూడా వెళ్లవలసిన అటువంటి అవసరం లేదని, ప్రతిరోజు ప్రతి యువకుడు ఒక గంట వ్యాయామం చేసినట్లయితే ఆరోగ్యకరమైనటువంటి భారతదేశంగా రూపుదిద్దుకుంటుందని ఆయన తెలియజేశారు. అంతేకాకుండా ఇంటర్నేషన్ పోటీల్లో కూడా భద్రాచలం సిటికి చెందిన క్రీడాకారులు రాణించాలని జిల్లా అధికారి లక్ష్మణ్ రంజిత్ నాయక్ ఆకాంక్షించారు. సన్మానించిన క్రీడాకారులను ఫోన్ ద్వారా పట్టణంలోని కొత్తగూడెం రేంజ్ అధికారి సురేష్, దుమ్ముగూడెం మండల డిఆర్ఓ శోభన్, భద్రాచలం పట్టణంలోని పలు క్రీడా సంఘాలు, క్రీడా సంఘాల నాయకులు, రాజకీయా నాయకులు, రాష్ట్ర పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు వి.మల్లేష్, భద్రాద్రికొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు భోగాల శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షులు లాయర్ తిరుమల రావు, భద్రాద్రికొత్తగూడెం జిల్లా బాడీ బిల్డింగ్ అసోసియేషన్ అధ్యక్షులు టి.వసంతరావు, ట్రెజరర్ భోగాల వీరారెడ్డి, సీటీ సంజీవ్‌కు సంబంధించిన విద్యార్థులు, క్రీడాకారులు, ఓం శాంతి జ్యూవెలరీ అధినేత పసగడ రాజేష్ ఈ క్రీడాకారులందరిని అభినందించారు.

## వీవోఏలకు కనీస వేతనం చెల్లించాలి

### సమ్మె శిబిరం వద్ద సీఐటీయూ కోశాధికారి పద్మ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



వీవోఏలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి జీ.పద్మ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీఐటీయూ అనుబంధ వీవోఏ యూనియన్ ఆధ్వర్యంలో వీవోఏలు లక్ష్మీనగరంలో చేపట్టిన సమ్మె శిభిరాన్ని పద్మ మంగళవారం సందర్శించి మద్దతు పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. వీవోఏలు ప్రభుత్వానికి వెట్టి చాకిరి చేస్తున్నారని, వివిధ సర్వేలు, డ్వాక్రా సంఘాలకు బ్యాంకు లింకేజీలు ఇప్పించడం, శ్రీనిధి లోన్‌లు ఇప్పించడం, ఆన్‌లైన్ మీటింగ్‌లు నిర్వహించడం ఇలా ఎన్నో రకాల పనులు చేస్తున్నా ప్రభుత్వం వారి సమస్యలను పరిష్కరించడం లేదని ఆమె దుయ్యబట్టారు. వీవోఏలకు ఐడీ కార్డులు, సాధారణ భీమా, ఆరోగ్య భీమా, ఉద్యోగ భద్రత కల్పించాలని ఆమె డిమాండ్ చేశారు. వీవోఏల సమ్మె రెండవ రోజుకు చేరింది. ఈ కార్యక్రమంలో వీవోఏల మండల కార్యదర్శి నాగరాజు, కే.కుమారి, లక్ష్మీ, జోగారావు, వెంకటలక్ష్మి, కిసాన్ రామకృష్ణ, అరుణ, నరేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక ట్రాక్టర్‌లు పట్టివేత

### -స్థానిక తహసిల్దార్‌కు అప్పగించిన దుమ్ముగూడెం పోలీసులు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం సీ.ఐ దోమల రమేష్ ఆధ్వర్యంలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్‌లను మంగళవారం తెల్లవారుజామున పట్టుకుని స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో అప్పగించారు. మండలం పరిధిలోని చిన్ననల్లబెల్లి గ్రామం నందు వాహన తనిఖీలు చేస్తుండగా రెండు ట్రాక్టర్‌లు ఇసుక లోడ్‌తో వెళ్తుండగా వారి వద్ద ఎటువంటి అనుమతులు లేకపోవడంతో ట్రాక్టర్‌లను పోలీసు స్టేషన్‌కు తరలించి తగు చర్యల కోసం తహసిల్దార్ కార్యాలయంలో అప్పగించారు. చిన్ననల్లబెల్లి గ్రామానికి చెందిన ఉప్పు కామేశ్వరరావు, ఈ.రమేష్ ట్రాక్టర్‌లుగా పోలీసులు గుర్తించారు.

## గద్దమడుగు గ్రామంలో ఇంటింటి సర్వే

### -సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించిన వైద్య ఆరోగ్య సిబ్బంది

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ము గూడెం మండలం ఛత్తీస్‌ఘడ్ సరిహద్దున ఉన్న వలస గొత్తికోయ గ్రామమైన గద్దమడుగు గ్రామంలో వైద్యఆరోగ్యశాఖ ఆధ్వ ర్యంలో సింటమేటింగ్ మాస్ స్క్రీనింగ్ సర్వేను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి యాంటిలార్వా స్ప్రేయింగ్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ మలేరియా అదికారి గొంది వెంకటేశ్వర్లు గ్రామ ప్రజలతో మాట్లాడుతూ .. సీజనల్ వ్యాధుల పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని, ప్రతి ఒక్కరూ వ్యక్తి గత పరిశుభ్రత పాటించాలని, నీరు నిల్వ లేకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి హనుమంతు, హెచ్.ఎస్.సాగర్, హెచ్.ఏ.నర్సింహారావు, చలపతి, పలువురు ఆశావర్కర్‌లు పాల్గొన్నారు.

## బూర్గంపహాడ్‌లో దివ్యాంగులకు బస్‌పాస్ మేళా

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ భద్రాచలం డిపో ఆధ్వర్యంలో ఈనెల 20న గురువారం బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు దివ్యాంగులకు బస్ పాస్ మేళా నిర్వహించనున్నట్లు బూర్గంపమాడ్ ఎంపీడీఓ వివేక్ రామ్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కావున మండలంలోని అర్హులైన దివ్యాంగులకు పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్, డీలక్స్ బస్సుల ప్రయాణంలో 50 శాతం రాయితీతో కూడిన బస్సు పాసులు ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. అభ్యర్థులు సదరం సర్టిఫికెట్ ఒరిజినల్, ఆధార్ కార్డు జిరాక్స్, ఒక పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, రూ.50 తీసుకొచ్చి బస్సు పాస్ తీసుకెళ్ళాలని కోరారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎంపీపీ

పినపాక ప్రభాతవార్త:

మండల పరిధిలోని గోపాలరావుపేట గ్రామంలో వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎంపీపీ గుమ్మడి గాంధీ సంఘం అధ్యక్షుడు రవిశేఖర్ వర్మతో కలిసి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. రాష్ట్రంలో వరి పండించిన రైతులకు మద్దతు ధరను ఇచ్చి ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది అని అన్నారు. మండల పరిధిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను పలుచోట్ల ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతులు పండించిన ధాన్యం దళారులకు విక్రయించి ఆర్థికంగా నష్టపోకూడదనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ సహకార సంఘాల ద్వారా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను తీసుకువచ్చి విజయవంతంగా అమలు చేస్తుందని ఆయన అన్నారు. అందులో భాగంగా రైతు బందు, రైతు భీమా, వ్యవసాయానికి ఉచిత విద్యుత్ అందిస్తూ రైతులు పండించిన పంటలకు మద్దతు ధర ప్రకటించడం జరుగుతుంది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం ఉపాధ్యక్షులు బత్తుల వెంకటరెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ పొనుగోటి భద్రయ్య, సంఘం సీఈఓ సునీల్, మండల వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దాట్ల వాసుబాబు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## పనులను పరిశీలించిన డిఆర్‌డిఓ

తల్లాడ, ఏప్రిల్ 18, ప్రభాతవార్త



డిఆర్‌డిఓ విద్యాచందన మంగళవారం ఉపాధి పనులను పరిశీలించారు. మంగళవారం రంగం బంజర్‌లో కూలీలు చేసిన పనులను పరిశీలించారు. కూలీలు సమయపాలన పాటించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బి. రవీంద్రారెడ్డి, ఏపిఓ సీహెచ్. కోటయ్యపంచాయితీ కార్యదర్శి షేక్ ఎజాజ్, ఈసీ షేక్ నజీర్ తదితరులు పాల్గొన్నారు.

## దళితబంధు యూనిట్లను ఎంపీడీఓ ఆకస్మిక తనిఖీ

చింతకాని ప్రభాతవార్త:

మండల పరిధిలో నేరడ గ్రామంలో మంగళవారం దళిత బంధు యూనిట్లను స్థానిక ఎంపీడీఓ తెల్లూరి శ్రీనివాస్‌రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. అందులో భాగంగా మేరుగు రవి అమ్మ ఆన్లైన్ సర్వీస్ సెంటర్, మంచాల నాగేశ్వర్‌రావు శారీస్ సెంటర్, నామవరపు మరియమ్మ పాడి గేదెల యూనిట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల ఆదాయ వివరాలను తెలుసుకున్నారు. యూనిట్ల నిర్వహణపై పలు అనుమానాలను లబ్ధిదారులను అడిగి నివృత్తి చేసుకున్నారు. అనంతరం ఎంపీడీఓ మాట్లాడుతూ.. దళిత జాతి అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని, ప్రతి లబ్ధిదారుడు చక్కగా యూనిట్లను ఉపయోగించుకోని ఆర్థిక అభివృద్ధి చెందాలని ఎంపీడీఓ సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఈశ్వరమ్మ, పంచాయతీ కార్యదర్శి బత్తుల సీత, చెవుల మహేష్, శ్రీనివాస్, పంచాయతీ గుమస్తా నానయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యమకారున్నైన నాపై వివక్ష ఎందుకు

- ఆత్మీయసదస్సులకు కూడా అర్హున్నికాదా -సీనియర్ బిఆర్ఎస్ నాయకుడు 'బొమ్మెర' ఆవేదన

మధిర,ఏప్రిల్18ప్రభాతవార్త

పార్టీ వ్యవస్థాపక సభ్యులలో ఒకడినై తెలంగాణ ఉద్యమంలో కీలకంగా వ్యవహరించి పార్టీ లో ఏపదవి దక్కకపోయినా కార్యకర్తగా పనిచేస్తున్న తన పట్ల మధిర నియోజకవర్గంలో జరుగుతున్న అవమానకర పరిస్థితులపై సీనియర్ నాయకుడు బొమ్మెరరామ్మూర్తి తీవ్ర ఆందోళన ఆవేదనను వ్యక్తంచేసారు. మంగళవారం ఆయన మధిరలోని తన క్యాంపుకార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ 15ఏళ్ళుగా మధిర నియోజకవర్గంలో ఉద్యమాన్ని బలోపేతం చేసి అనేకరకాలుగా జరిగిన పోరాటాలలో పాల్గొని పలు కేసుల్లో జైలు జీవితాన్ని గడిపానన్నారు. పార్టీ అధికారంలోకి రాకముందు ఈనియోజక వర్గంలో పార్టీబలోపేతానికి కృషిచేసానన్నారు. ఆతరువాత జరిగిన రాజకీయపరిణామాల నేపథ్యంలో కూడా జిల్లాలో తనకు సముచిత గౌరవాన్ని నాటి మంత్రులు, ఎంపిలు, పార్టీ అధిష్టానం కల్పించిందన్నారు. గడిచిన



కొంతకాలంగా మధిర నియోజకవర్గంలో తనను పార్టీ కార్యక్రమాలకు పిలవడం లేదని, తనతో కలిసి ఉండే వారి పట్ల కూడా పార్టీ కార్యక్రమాలకు ఆహ్వానం అందడం లేదన్నారు. పదవులు శాస్వతం కాదని, తాను నియోజకవర్గంలో ఉద్యమకారునిగా, పార్టీ నియోజకవర్గ ఇంఛార్జ్‌గా, ఎమ్మెల్యే అభ్యర్థిగా గుర్తింపుకలిగి పార్టీకోసం తనవంతు అభివృద్ధికి కృషిచేస్తున్నానన్నారు. ఇటీవల రాష్ట్రపార్టీ వర్కింగ్‌ప్రెసిడెంట్ మున్సిపల్ శాఖమంత్రి కెటిఆర్ ఆదేశాల మేరకు పార్టీలో ఐక్యతను, సమన్వయాన్ని కలిస్తూ ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమపథకాలను ప్రజల్లోకితీసుకువెళ్ళేందుకు చేపట్టవలసిందిగా ఆదేశించిన ఆత్మీయసదస్సులలో తనకు ఆహ్వానం ఉండడం లేదన్నారు. మంగళవారం బోనకల్ మండలంలో జరిగిన ఆత్మీయసదస్సులో తనతో పాటు జిల్లా రైతుబంధుకన్వీనర్ నల్లమలవెంకటేశ్వరరావుకు కూడా పిలవకపోవడం జరిగిందని బొమ్మెర తెలిపారు. తాను బిఆర్ఎస్‌పార్టీకోసం తొలినుండి పనిచేస్తున్నానని, చివరివరకు పార్టీలోనే కొనసాగుతానని, అధినేత కెసిఆర్ తనకు అవకాశం కల్పిస్తే పదవులు చేపడతానని అన్న ఆయన తనను నియోజకవర్గ ఇంఛార్జ్‌గా ఉన్న లింగాలకమల్‌రాజ్ ఎందుకు అవమానిస్తున్నారో, నిర్లక్ష్యాన్ని, వివక్షను ఎందుకు చూపుతున్నారో తెలియడం లేదని ఆవేదన వ్యక్తంచేసారు. ఈవిషయమై జిల్లా పార్టీ అధ్యక్షుడు తాతామధు, మంత్రి పువ్వాడఅజయ్, ఎంపి నామా నాగేశ్వరరావులతో పాటు పార్టీ అధినాయకుడు కెసిఆర్, కెటిఆర్‌లు దృష్టిసారించాలని కోరారు.

## మతతత్వ శక్తుల కుట్రలను తిప్పి కొట్టేది కమ్యూనిస్టులే



చింతకాని ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న మతోన్మాద, రాజ్యాంగ, లౌకిక ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 14 నుండి 21 వరకు జిల్లా వ్యాప్తంగా గ్రామ గ్రామాన ఇంటింటికి సీపీఐ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు పిలుపునిచ్చారు. మంగళవారం సీపీఐ ప్రచారం జాత కార్యక్రమంలో భాగంగా పాతర్లపాడు, ప్రొద్దుటూరు, నాగిలిగొండ, కోమట్లగూడెం, చింతకాని, రామకృష్ణనాపురం గ్రామాల్లో జరిగిన సభలలో ఆయన మాట్లాడుతూ.. ఆర్ఎస్ఎస్ సంఘ పరివార్ సూచనలతో మోడి పరిపాలన చేస్తున్నారని, రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని తూట్లు పొడుస్తున్నారని ఆయన విమర్శించారు. మతోన్మాదం పేరుతో దేశాన్ని విచ్ఛిన్నం చేసి అఖండ హిందూ భారత్ పిలుపుని అమలు చేయాలనుకుంటున్నాని ఆయన పేర్కొన్నారు. భారతదేశం భిన్న జాతులు, భిన్న సంస్కృతులు, భిన్న భాషలగల దేశమని, అటువంటి భారతదేశాన్ని నరేంద్ర మోడీ హిందూ మతోన్మాదంగా మార్చాలని కుట్ర చేస్తున్నారన్నారు. దేశంఓల ఉన్న ప్రభుత్వం రంగసంస్థలను అమ్మేసి బడా కార్పొరేట్ వ్యక్తులకు దాసోహం చేస్తున్నారు. దేశ సహజ సంపదను ఆదానీ, అంబానీ చేతుల్లో పెడుతున్నారని, 2024 ఎన్నికల్లో మోడీ ప్రభుత్వాన్ని ఓడించి వామపక్ష ప్రగతిశిలా, లౌకిక ప్రజాసౌమ్య శక్తులతో కూడిన ప్రభుత్వం అధికారంలోకి వచ్చే విధంగా ప్రజలను చైతన్య పరిచే విధంగా ఇంటింటికి సీపీఐ కార్యక్రమంను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ మాట్లాడుతూ.. బిజెపి హటావో దేశ్ కి బాచావో అనే నినాదంతో లౌకిక, ప్రజాస్వామ్య, రాజ్యాంగ పరిరక్షణ నినాధాలతో సీపీఐ ప్రచార జాతా 14 నుండి 21 వరకు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. కేంద్రంలోని బిజెపి పాలన దేశానికి ప్రమాధకరంగా మారిందని దీన్ని నియంత్రించి బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దీందేందుకు ప్రతి పక్షాలు ఏకమై దేశాన్ని పరిరక్షించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, కొండపర్తి గోవిందరావు, ఏపూరి రవీంద్రబాబు, ఎర్రబాబు, రావి శివరామకృష్ణ, తాటి వెంకటేశ్వర్లు, ఏపూరి లతాదేవి, పోటు కళావతి, సీతామహాలక్ష్మి, తాటి నిర్మల, జిల్లా సమితి సభ్యులు దుసరి శ్రీరాములు, పడిగిపల్లి యేసు, రాసాలా మోహన్‌రావు, ఇటికల రామకృష్ణ, మడుపల్లి లక్ష్మణ్, ప్రకాష్‌రావు, యంగళ ఆనంద్‌రావు, మండల కార్యదర్శి పావులూరి మల్లికార్జున్, సహాయ కార్యదర్శి దుసరి గోపాలరావు, నాయకులు పదిమల వెంకటనర్సయ్య, ఎస్కే.జాన్, రామిరెడ్డి, బక్కిరెడ్డి, జానికి రాములు, దస్తగిరి, ప్రభాకర్, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్‌ను కలిసిన ఇల్లెందు ఎమ్మెల్యే



ఇల్లెందు, ప్రభాతవార్త :

రాష్ట్ర మున్సిపల్ శాఖా మంత్రి కల్వకుంట్ల తారక రామారావును ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ మంగళవారం హైదరాబాద్‌లోని ప్రగతిభవన్‌లో గల హెచ్ఎండీఏ కార్యాలయంలో మర్యాధ పూర్వకంగా కలిశారు. ఇల్లెందు ప్రాంతం కోల్ బెల్ట్ ప్రాంతం కావడంతో ఇల్లెందు ప్రాంతంలో ఉన్న కోల్ బెల్ట్ ఏరియా సమస్యల గురించి మంత్రికి వివరించారు. మున్సిపాలిటీతో పాటు నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరీ చేయాల్సిందిగా కోరారు. నియోజకవర్గ అభివృద్ధి పనుల గురించి చర్చించిన అనంతరం మంత్రి కేటీఆర్ సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఎమ్మెల్యే వెంట తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఉపాధ్యక్షుడు ఎస్.రంగనాథ్, ఇల్లెందు జెడ్పీటీసీ ఉమాదేవి, బీఆర్ఎస్ ఇల్లెందు పట్టణ అధ్యక్షుడు నాదెండ్ల శ్రీనివాస్‌రెడ్డి, ఇల్లెందు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బర్మావత్ లాల్‌సింగ్, టేకులపల్లి మండల బీఆర్ఎస్ ఉపాధ్యక్షుడు చీమల సత్యనారాయణ, సీనియర్ నాయకులు కళ్లెం కోటిరెడ్డి ఉన్నారు.

## పేద ముస్లింలకు దుస్తులు అందజేత



ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :

రంజాన్ మాసం సందర్భంగా పేద ముస్లిం సోదరీమణులకు చీరలను నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు చీమల వెంకటేశ్వర్లు చేతుల మీదుగా మంగళవారం పంపిణీ చేశారు. కాజా గౌస్‌మోహినుద్దీన్ సహకారంతో పేదలకు అందించడం అభినందనీయమన్నారు. ఇల్లెందు మున్సిపాలిటీ నాలుగో వార్డులో కాజా గౌస్ మోహినుద్దీన్ ఆధ్వర్యంలో కార్యక్రమం ఏర్పాటు చేయడంతో చీమల వెంకటేశ్వర్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఇల్లెందు నియోజకవర్గ బి బ్లాక్ అధ్యక్షుడు తాడెం సామ్రాట్, ఇల్లెందు పట్టణ అధ్యక్షుడు దొడ్డా డానియల్, మండల అధ్యక్షుడు పులి సైదులు, నాలుగో వార్డు ఇన్‌చార్జి అక్తర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎట్టి హరికృష్ణ, మహ్మద్ అప్సర్, నిజాం, సైదులు, నయీం, రాజా తదితరులు పాల్గొన్నారు.




## అధైర్యపడొద్దు అండగా ఉంటాం: లింగాల



మధిర,ఏప్రిల్18ప్రభాతవార్త

ఏ చిన్నసమస్య వచ్చినా అన్ని వేళల్లో అందుబాటులో ఉంటూ అండగా ఉంటామని అధైర్యపడవద్దని జిల్లా పరిషత్‌చైర్మన్ లింగాలకమల్‌రాజ్, ఆత్కూరు సర్పంచ్ అబ్బూరిసంధ్యారాణి భరోసా ఇచ్చారు. మంగళవారం ఆత్కూరు గ్రామంలో ఇటీవలి రోడ్డు ప్రమాదంలో గాయపడిన 11మంది కూలీలను వారు వారివారి ఇండ్లకు వెళ్ళి పరామర్శించారు. ఒక్కోకుటుంబాని నిత్యావసర సరుకులను అందచేసి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగితెలుసుకున్నారు. బిఆర్ఎస్‌పార్టీ కార్యకర్తలైనా ఏరాజకీయపార్టీలకు చెందిన వారైనా ప్రజలకు సమస్య వచ్చినప్పుడు స్పందించేందుకు తామెప్పుడూ సిద్దంగా ఉంటామన్నారు. ప్రమాదానికి సంబందించి ఇప్పటివరకు వైద్యసేవలను అందించడంతో పాటు అవసరమైన సహాయసహకారాన్ని సర్పంచ్ సంధ్యారాణి అందించడం జరుగుతున్నదని బాదితులు తెలిపారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కి చెందిన నాయకులు పాల్గొన్నారు.

## అయ్యప్ప ఆలయంలో నిత్యపూజలు



మధిర,ఏప్రిల్18ప్రభాతవార్త

మధిర పట్టణంలోని అయ్యప్పనగర్‌లో వేంచేసి ఉన్న శ్రీస్వామి అయ్యప్ప ఆలయంలో నిత్యపూజాధికాలను నిర్వహిస్తున్నట్లు ఆలయకమిటి తెలిపింది. ప్రతిరోజు ఉ.5.30ని.లకు నిత్యగణపతి హోమం, శ్రీగణపతి,శ్రీమురుగన్,మాళికాపురత్తమ్మవారు, శ్రీస్వామిఅయ్యప్పస్వామి వారికి నిత్య అభిషేకములు నిర్వహించడం జరుగుతుందని, బుధవారం ఉ.6గం.లకు సకల ఐశ్వర్యముల కొరకు స్వామివారి ప్రత్యేక అభిషేకములు నిర్వహించడం జరుగుతుందని, రాత్రి 7.30ని.లకు అయ్యప్పభజన, హరిహాసనం, భక్తులకు భిక్షకార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ పూజాకార్యక్రమాలలో భక్తులు పాల్గొని కృపకు పాత్రులు కావాలని కోరారు.

## నాగులవంచలో పట్టపగలే దొంగతనం

చింతకాని ప్రభాతవార్త:

మండల పరిధిలోని నాగులవంచ గ్రామంలో మంగళవారం పట్టపగలే చోరీ జరిగిన సంఘటన చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు మేరకు ఖమ్మం బొనకల్ ప్రధాన రహదారి ప్రక్కన గల పరిటాల వీరాంజనేయ ఇంటిలో ఉదయం 9 గంటల నుంచి 12 గంటల లోపు చోరీ జరిగి ఉంటుందని వారు తెలిపారు. వీరాంజనేయులు కుటుంబం సభ్యులు పొలంకి వెళ్లిన సమయంలో ఇంటి వెనుక వైపు తలుపును తన్నడంతో తలపు వెనుకవైపు ఉన్న టవర్ బోల్ట్‌లు ఊడిపడ్డటంతో దొంగలోనికి ప్రవేశించి, బీరువాలోని 4,800 నగదు, రంఎడు జతల దిద్దులు, 2 బుట్టలు, 2 మాటీలు, ఉంగరం(3తులాలు బంగారం) తీసుకెళ్లడం జరిగిందన్నారు. చోరీ సొత్తు విలువ సుమారు 2 లక్షలు ఉంటుందని, ఈ సంఘటప వారంలోపులో నాగులవంచలో పట్టపగలు ఇది రెండవ చోరి కావడంతో ప్రజలు భయందోళనలకు గురి అవుతున్నారు. ఈ ఘటనపై ఎస్ఐ పొదిల వెంకన్న కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.




# మసీదులకు రూ.25 వేలు నగదు,తోఫాలు పంపిణీ : ఎమ్మెల్యే



**సుజాతనగర్, ఏప్రిల్ 18 - ప్రభాతవార్త:** మండంలోని తహసీల్దార్ కార్యాలయంలో మసీదులకు రూ.25 వేల నగదును, రంజాన్ తోఫాలను కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... హిందూ, ముస్లీం, క్రిస్టియన్ల సంక్షేమమే బీఆర్ఎస్ పార్టీ లక్ష్యం అని, అన్ని మతాలను, అన్ని వర్గాలను సమానంగా చూసి వారి అభ్యుదయం కోసం కృషి చేస్తామని, రంజాన్ పండుగ సందర్భంగా కొత్తగూడెం నియోజకవర్గంలోని ముస్లీంలకు తోఫాలను పంపిణీ చేయడమే కాకుండా ప్రతీ మసీదులకు ఎంతో కొంత ఆర్థిక సహాయం చేస్తున్నామన్నారు. పదవి ఉన్నా, పదవి లేకున్నా గత 40 సంవత్సరాల నుంచి హిందూ, ముస్లీం, క్రిస్టియన్ల సంబురాల్లో పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మధ్యన కొత్త బిచ్చగాళ్లు ఇన్నాళ్లు అక్రమంగా కోట్ల రూపాయలు సంపాదించి కొత్త వేశాలతో నాటకాలు ఆడుతున్నారని, కేవలం ఎన్నికల దగ్గరకు వస్తున్నాయని, వింత వింత విచిత్ర ప్రకటనలతో మాయమాటలతో గారడీ చేస్తున్నారని, కొత్తగూడెం ప్రజలు పిచ్చివాళ్లు కారని, త్వరలో వాళ్ల చెవుల్లో పూలు పెడతారని, 40 సంవత్సరాల్లో అన్ని వర్గాలకు, అన్ని మతాలకు అభివృద్ధి అందించిన ఘనత తనదేనని అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మండె వీరహన్మంతరావు, ఏఎంసీ చైర్మన్ భూక్యా రాంబాబు, ఎంపీపీ భూక్యా విజయలక్ష్మి, తహసీల్దార్ సునీల్‌రెడ్డి, ఎంపీడీవో వెంకటలక్ష్మి, బీఆర్ఎస్ నాయకులు లావుడ్యా సత్యనారాయణ నాయక్, అన్నపురెడ్డి శానయంసుందర్‌రెడ్డి, ఎంపీటీసీలు పెద్దమళ్ల శోభారాణి, బత్తుల మానస, ఎస్కే మీరాబీ, సర్పంచ్‌లు భూక్యా రవికుమార్, బానోత్ రాందాస్, బానోత్ లలితా జేత్రాం, బూరుగు ఇసానతరయ్య, గుగులోత్ మంగణ తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ గిరిజనుల ధర్నాకు సంఘీభావం తెలిపిన జెడ్పీటీసీ

**లక్ష్మీదేవిపల్లి, ఏప్రిల్ 18 - ప్రభాతవార్త:**



మండలంలోని కూనారం భూములను ఫారెస్టు రెవెన్యూ జాయింట్ సర్వే జరిపి హద్దులు ప్రకటించాలని కొత్తగూడెం ఫారెస్టు డివిజనల్ ఆఫీస్‌లో ఆదివాసీ గిరిజనుల ధర్నాకు జెడ్పీటీసీ మేరెడ్డి వసంత సంఘీభావం తెలిపారు. సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా పార్టీ నాయకులతోకలిసి అటవీ అధికారులను కలిసి వినతి పత్రాన్ని ఆదించారు. కూనారం ఆదివాసీ గిరిజనులు గత 30 సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో ఉన్న రెవెన్యూ భూమిని సాగు చేస్తూ జీవనం కొనసాగిస్తున్న క్రమంలో ఫారెస్టు అధికారులు ఆ భూమిపై వచ్చి ఇది ఫారెస్టు భూమి అంటూ ప్లాంటేషన్ వేస్తామంటూ బెదిరించి గిరిజనుల నుంచి కొంత భూమిని లాక్కున్నారని, అదే విధంగా గిరిజనులపై జరుగుతున్న దాడులను వెంటనే ఆపివేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాయం వెంకయ్య, సమ్మయ్య, పూనెం నారాయణ, పాయం సుజాత, భూషమ్మ, గుగ్గిల నరసింహా, సురేష్, మాచర్ల సత్యం, తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాలకు సమానంగా సంక్షేమ ఫలాలు అందించిన ఘనత కేసీఆర్‌దే : ఎమ్మెల్యే

**చంద్రుగొండ, ఏప్రిల్ 18 - ప్రభాతవార్త:**



దేశంలో అన్ని వర్గాల ప్రజలకు సమానంగా సంక్షేమ ఫలాలు అందిస్తున్న ఘనత తెలంగాణ సీఎం కేసీఆర్‌కే దక్కిందని అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు అన్నారు. చంద్రుగొండలో మంగళవారం ముస్లీం సోదరులకు రంజాన్ తోఫాలను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అన్ని వర్గాల ప్రజలను దృష్టిలో ఉంచుకొని అందరికీ సమానంగా అభివృద్ధి ఫలాలు అందిస్తున్న తీరును వివరించారు. ఈ సందర్భంగా ముస్లీం సోదరులకు రంజాన్ కానుకగా రూ.48 వేల నగదును అందజేశారు. 12 మందికి కల్యాణలక్ష్మి చెక్కులు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పార్వతి, ఎంపీటీసీలు రాజీ, విజయలక్ష్మి, దారా వెంకటేశ్వర్లు, ఉప్పతల ఏడుకొండలు, జెడ్పీ కో ఆప్షన్ మెంబర్ రసూల్, తహసీల్దార్ రవికుమార్, ఆర్ఐ ముత్తయ్య, మసీద్ కమిటీ అధ్యక్షుడు షమీ హుస్సేన్, ప్రభుత్వ ఖాజీ షబ్బీర్ హుస్సేన్, వెంకటనారాయణ, భూపతి రమేష్, రవూఫ్ లు పాల్గొన్నారు.

## గొత్తికోయలలో ఎసింప్టోమాటిక్ ఫీవర్ సర్వే

**చంద్రుగొండ, ఏప్రిల్ 18 - ప్రభాతవార్త:**



మండలంలోని బెండాలపాడు పంచాయతీ గొత్తికోయ గ్రామంలో ఎసింప్టమాటిక్ ప్రత్యేక ఫీవర్ సర్వేను మంగళవారం నిర్వహించారు. చంద్రుగొండ పీహెచ్‌సీ వైద్యాధికారి తనూజ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గొత్తికోయ గ్రామంలో వైద్య బృందం పర్యటించి ఫీవర్ సర్వే చేసి నమోదు చేశారు. 107 మంది నుంచి రక్త నమూనాలు సేకరించారు. 80 ర్యాపిడ్ డయాగ్నోస్టిక్ టెస్టులు చేయడం జరిగింది. ఆర్‌డీటీ టెస్టులు అన్ని నెగిటీవ్ రావడం జరిగింది. ఎన్‌వీబీ డీసీపీ కార్యక్రమంలో డాక్టర్ తనూజ, ఎస్‌యూవో కుమారస్వామి, హెచ్ఎస్ ఇమాం, హెచ్ఏ శ్రీనివాస్, రాజేశ్వరి, ఆశా నాగమణిలు పాల్గొన్నారు.

## ఐఎన్‌టీయూసీ, హెచ్ఎంఎస్ కారణంగా అర్ధాంతరంగా చర్చలు నిలిపివేత

**కొత్తగూడెం, ఏప్రిల్ 18 - ప్రభాతవార్త:**



తాల్ కుటీర్ కన్వెషన్ సెంటర్ న్యూ టౌన్ కోల్‌కత్తాలో జేబీసీసీఐ 11వ వేతన సవరణకు సంబంధించి తొమ్మిదవ సమావేశం ప్రారంభమైంది. డైరెక్టర్ పర్సనల్ కోల్ ఇండియా లిమిడెట్ మాట్లాడుతూ... చార్టర్ ఆఫ్ డిమాండ్ అలవెన్సులపై చర్చను ప్రారంభించి త్వరగా వేతన ఒప్పందం చేసుకోవాలని అందరూ సహకారాత్మకంగా చర్చ జరగాలని కోరారు. అనంతరం కే.లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... చార్టర్ ఆఫన డిమాండ్‌పై బీఎంఎస్ నాయకులు సురేంంద్రకుమార్ పాండేని ప్రారంభించాల్సిందిగా కోరారు. వారు మాట్లాడుతూ ఓటీపై అండర్ గ్రౌండ్ అలవెన్సులో స్పెషల్ అలవెన్సు సీలింగ్‌ను ఎత్తివేయాలని వెజ్ యాక్టు ప్రకారం సీలింగ్ ఉండకూడదని పేర్కొన్నారు. పెట్రోల్ అలవెన్సు పెంచాలని, బైక్ అయినా, కారు అయినా అలవెన్సు ఇవ్వాలని తెలిపారు. ఎల్ఎల్‌టీసీ పెంచాలని పెన్షన్ మినిమంపై చర్చ జరగాలని, మెడికల్‌లో లివర్ సీరోసిస్ లాంటి జబ్బులపై చర్చించి తగిన నర్ణియం తీసుకోవాలని పేర్కొన్నారు. అయితే తొలిరోజు సమావేశం ఏఐటీయూసీ, హెచ్ఎంఎస్ కారణంగా అర్ధాంతరంగా ముగిసింది. మే నెల మొదటి వారంలో సమావేశం ఉండే అవకాశం ఉందని జేబీసీసీఐ సభ్యుడు మాధవ్‌నాయక్ తెలిపారు.

## నాయిబ్రాహ్మణ సంఘాలకు రాయితీపై రుణాలు మంజూరుచేయాలి

**అశ్వాపురం,ఏప్రిల్18,ప్రభాతవార్త.** నాయిబ్రాహ్మణ సహకార సంఘాలకు ప్రభుత్వం రాయితీపై రుణాలు మంజూరు చేయాలని నాయిబ్రాహ్మణ సేవాసంఘం జిల్లా అధ్యక్షులు కడియాల సత్యనారాయణ డిమాండ్ చేశారు. మంగళవారం మండలకేంద్రంలోని ఎస్‌కేటీ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన నాయిబ్రాహ్మణ సంఘం జిల్లా కమిటి సమావేశంలో ఆయన మాట్లాడుతూ 50యేండ్లు దాటిన నాయిబ్రాహ్మణులకు 3వేల రూపాయల ఫింఛన్ అందజేయాలని, బార్బర్ షాఫ్‌లక ఉచిత కరెంటు ఇవ్వాలని, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని, కళ్యాణకట్ట హాల్‌లో పనిచేసే వారిని 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు తూముల శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి తూముల సదానందం, వర్కింగ్ ప్రెసిడెంట్ అరసపల్లి వెంకటేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శులు తోటపల్లి మాధవరావు, దడిగల మల్లేష్, రాచకొండ శ్రీనివాసరావు, జిల్లా గౌరవ అధ్యక్షులు కొమురవెల్లి రవీందర్, సలహాదారులు, కార్యవర్గసభ్యులు, 23మండలాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.



## జిల్లాకు జరుగుతున్న అన్యాయంపై పాలకులను నిలదీస్తాం

**-ములకలపల్లిలో పామాయిల్ పరిశ్రమ ఏర్పాటు చేయాలి**

**-డబుల్‌బెడ్‌రూంకు రూ.6లక్షలు ఇవ్వాలి**

**-ప్రజా పోరుయాత్రలో సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా**



**ములకలపల్లి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు జరుగుతున్న అన్యాయంపై పాలకులను నిలదీస్తామని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె.సాబీర్‌పాషా అన్నారు. మంగళవారం ములకలపల్లి చేరిన ప్రజాపోరుయాత్రలో ఆయన తొలుత సీపీఐ నేత శ్రీరాముల నర్సింహం స్మారక స్థూపం ఆవిష్కరించారు. అనంతరం బస్టాండ్ సెంటర్‌లో జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ జిల్లాలో సీతారామప్రాజెక్టు, బీటీపీఎస్, బొగ్గు, ఇసుక నిక్షేపాలు విస్తారంగా ఉన్నప్పటికీ ఇక్కడి ప్రజలకు, రైతులకు ఎలాంటి ఉపయోగం లేకుండా పోతుందని, జిల్లా కేవలం ఉత్పత్తి కేంద్రం గానే పాలకులు ఉపయోగించుకుంటూ వివక్షత ప్రదర్శిస్తున్నారని మండిపడ్డారు. దేశ సమగ్రత, సమైఖ్యతకు భంగం కలిగిస్తూ ప్రభుత్వ రంగ సంస్థలకు కార్పోరేట్ శక్తులకు కట్టబెడు తున్న పరిస్థితిలో దేశవ్యాప్తంగా ప్రజలను చైతన్య వంతం చేయాలని జాతీయ పార్టీ ఇచ్చిన పిలుపులో భాగంగా పాలకుల హామీలు అమలు, ప్రజా సమస్యల పరిష్కారం, జిల్లా సమగ్రాభివృద్ధిని కాంక్షిస్తూ జిల్లా వ్యాప్తంగా పల్లె, పల్లెకు, ఇంటింటికి సీపీఐ ప్రజాపోరాటాలను నిర్వహిస్తున్నామన్నారు. పోడు రైతులకు హక్కు పత్రాలు, నూతన భూగర్భగనులు, పేదలకు గృహవసతి, సంక్షేమ పథకాల అమలు, రైతాంగ సమస్యలు, సంఘటిత, అసంఘటిత కార్మికుల సమస్యలు, స్కీం వర్కర్లకు ఇలా అందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. సీపీఐ రాష్ట్ర నాయకులు రావులపల్లి రాంప్రసాద్, అయోధ్య, నరాటి ప్రసాద్, సలీమ్, ముత్యాల విశ్వనాథం, మున్నా, లక్ష్మికుమారి, ఎండి.యూసఫ్, రమేష్, సాయివీరు, భద్రం, జబ్బార్, నాగరాజు, కుమార్, పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

# టీటీఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక

**- జిల్లా అధ్యక్షుడిగా భూక్యా మోహన్ రాథోడ్**

**- పెండింగ్‌లో ఉన్న పీఆర్‌సీ జీవోలనే వెంటనే విడుదల చేయాలి**



*కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఏప్రిల్ 18 - ప్రభాతవార్త:*

ట్రైబల్ టీచర్స్ ఫెడరేషన్ - టీఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. స్థానిక ఓ ప్రైవేట్ పాఠశాలలో జరిగిన సమావేశంలో టీటీఎఫ్ టీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మాలోత్ రామారావు సమక్షంలో జిల్లా నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. జిల్లా అధ్యక్షుడిగా భూక్యా మోహన్ రాథోడ్, ప్రధాన కార్యదర్శిగా తేజావత్ రాము నాయక్, జిల్లా గౌరవ అధ్యక్షుడు మోహన్‌లాల్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సబావత్ బాలకృష్ణ చౌహాన్, అసోసియేట్ అధ్యక్షుడిగా బి.లోకేష్, జిల్లా ఉపాధ్యక్షులుగా రాందాస్, జే.శ్రీను, రాంచందర్, బాబులాల్, కోశాధికారిగా బి.రవి, జిల్లా కార్యదర్శులుగా హరిలాల్, వీరు, బాలు, వీరన్న, రాందాస్, చంద్రశేఖర్, హనుమ, భాస్కర్, రాంబాబులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన టీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు భూక్యా మోహన్‌రాథోడ్ మాట్లాడుతూ... పెండింగ్‌లో ఉన్న పీఆర్‌సీ జీవోలను వెంటనే విడుదల చేయాలని, ఏవైతే ఏజెన్సీలో ఉదోనయగ ఉపాధ్యాయులు అలవెన్సుల రూపంలో తీసుకుంటున్నటువంటి ఏహెచ్‌ఆర్‌ఏ, ఏఎస్సీఏ లకు సంబంధించిన జీవోలను తక్షణమే ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. అదే విధంగా ఏజెన్సీ జీవో నంబర్3కి అసెంబ్లీలో తీర్మానం చేసి చట్టబద్దత కల్పించాలని, రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూల్‌కు లోబడి ఏజెన్సీ ప్రాంతంలో ఉద్యోగ అవకాశాలు పూర్తిగా గిరిజనులకు మాత్రమే చెందేలా చూడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర సహాధ్యక్షులు బానోత్ రాములు నాయక్ సమక్షంలో కొత్తగా ఎన్నుకోబడిన జిల్లా కార్యవర్గంచే ప్రమాణ స్వీకారం చేయించారు.





## కేటీపీఎస్‌లో జాతీయ అగ్నిమాపక వారోత్సవాలు

*పాల్వంచ, ఏప్రిల్ 18 - ప్రభాతవార్త:*




పాల్వంచలోని కేటీపీఎస్ 5,6 దశల్లో చీఫ్ ఇంజనీర్ ఎం.ప్రభాకర్‌రావు ఆధ్వర్యంలో జరుగుతున్న జాతీయ అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా సేఫ్టీ డివిజన్ వారు నిర్వహించిన ఫైర్‌డ్రిల్‌ను ఫైర్ ఆఫీసర్ యెడ్ల శ్రీనివాసులు పర్యవేక్షణలో నిర్వహించారు. ఫైర్‌మెన్‌లు, ఫైర్ టెండర్ డ్రైవర్‌లు, ఫైర్‌మెన్‌లు అగ్ని ప్రమాదాలు, నివారణ పరికరాలు పనితీరు, ప్రమాదం జరిగినప్పుడు స్పందించే తీరును కార్మికులకు, ఇంజనీర్లకు చక్కగా అవగాహన కల్పించారు. కేటీపీఎస్ సీఈ ప్రభాకర్‌రావు మాట్లాడుతూ... వేసవిలో అధిక ఉష్ణోగ్రతల వల్ల అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని, కార్మికులు, ఇంజనీర్లు అప్రమత్తంగా ఉంటూ వాటి నివారణపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కేటీపీఎస్ 5,6 దశల ఎస్ఈలు వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, జీవీ ధర్మారావు, పి.కృష్ణ, డిప్యూటీ సీఈసే రామారావు, వివిధ డివిజన్ల అధికారులు, ఇంజనీర్లు, కార్మికులు, ఎస్పీఎఫ్ ఆర్ఐ చంద్రశేఖర్, సేఫ్టీ ఏడీఈ శేషసాయి, సేఫ్టీ ఫైర్ సిబ్బంది, వెల్ఫేర్ ఏడీఈ భాగం రాధాకృష్ణ, వివిధ సంఘాల అసోసియేషన్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

## సీఎండీ రాతపూర్వకంగా ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి

*పాల్వంచ, ఏప్రిల్ 18 - ప్రభాతవార్త:*



కేటీపీఎస్ 6వ దశ నిర్మాణంలో పనిచేసిన కార్మికులకు ఉద్యోగాలు కల్పిసానతనని రాత పూర్వకంగా సీఎండీ రాసి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు. మంగళవారం స్థానిక కేటీపీఎస్ అంబేద్కర్ సెంటర్‌లో 6వ దశ నిర్మాణ కార్మికుల జేఏసీ ఆధ్వర్యంలో చేస్తున్న రిలే నిరాహార దీక్షలో భాగంగా రెండవ దీక్షలను ప్రారంభించి కామేష్ మాట్లాడారు. సుమారు 400 మంది కార్మికులు 15 సంవత్సరాలు రెక్కలు ముక్కలు చేసుకొని కాళ్లు, చేతులు పోయినా ఎన్నో ప్రమాదాలకు గురైన తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా 6వ దశ నిర్మాణంలో పనిచేశారని, వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కోళ్లపూడీ ప్రవీణ్ కుమార్, జెట్టి ఆనందరావు, ఎస్కే రావూఫ్, శ్రీనివాసరావు, రమేష్, శనగ మల్లేష్‌లు పాల్గొన్నారు.

## రాజ్‌మహ్మద్ - జాన్‌బీ మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిత్యావసరాలు పంపిణీ

*కొత్తగూడెం, ఏప్రిల్ 18 - ప్రభాతవార్త:*




రాజ్ మహ్మద్ - జాన్ బీ మెమోరియల్ ట్రస్టు ద్వారా ట్రస్టు చైర్మన్ పాషా జునేద్ ఆధ్వర్యంలో పలు ముస్లీం పేద కుటుంబాలకు మంగళవారం నిత్యావసరాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రుద్రంపూర్ సర్పంచ్ గుమ్మడి సాగర్ మాట్లాడుతూ... రజాక్ కుటుంబం సభ్యులందరి సహకారంతో ఏర్పాటైన ట్రస్టు ఆధ్వర్యంలో మొట్టమొదటి సారి రుద్రంపూర్ గ్రామంలో ఫ్రీజర్ బాక్స్ ఫ్రీ సర్వీస్‌తో పాటు, చుట్టుపక్కల గ్రామాల్లో ఉన్నటువంటి గవర్నమెంట్ స్కూల్‌లో కొన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడం, హెల్త్, స్పోర్ట్స్‌కు సంబంధించి ఎన్నో కార్యక్రమాలు నిర్వహించడం మంచి పరిణామంగా భావిస్తున్నామన్నారు. మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్, ఫాతిమా, డేవీడ్‌రాజ్, శివ, మోహన్‌రెడ్డి, గోపాలకృష్ణ, కృష్ణంరాజు, దశరథ, రామారావు, రాజేష్‌లు పాల్గొన్నారు.

## కాంట్రాక్టు కార్మికులకు ఏరియర్స్ డబ్బులు వెంటనే చెల్లించాలి

*కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 18 - ప్రభాతవార్త:*

కాంట్రాక్టు కార్మికులకు రావాల్సిన 17 నెలల ఏరియర్స్ డబ్బులు వెంటనే చెల్లించాలని, ప్రతీ నెలా ఏడవ తేదీన పేమెంట్ స్లిప్పులు అందజేయాలని సీఐటీయూ బ్రాంచి కార్యదర్శి గిడ్ల శ్యాంకుమార్ డిమాండ్ చేశారు. స్థానిక ట్రాన్సిట్ గెస్ట్‌హౌస్‌లో పనిచేసే కాంట్రాక్టు కారఙ్మికులను వారు కలిసి మాట్లాడారు. ప్రతీ నెల 7వ తేదీన జీతం ఇవ్వాలని యాజమాన్యాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో వీరన్న, కమిటీ మెంబర్ రమేష్, కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.






## పాపకొల్లులో కంటి వెలుగు శిబిరం

*జూలూరుపాడు, ఏప్రిల్ 18 - ప్రభాతవార్త:*



మండలంలోని పాపకొల్లు గ్రామ పంచాయతీలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. సర్పంచ్ బాదావత్ లక్ష్మీ, ఎంపీపీ లావుడ్యా సోనీలు ప్రారంభించారు. ప్రతీ ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బానోత్ స్వాతి, వార్డు మెంబర్ రామిశెట్టి రాంబాబు, రాయి హైమావతి, రామనాథం, నాయకులు పాల్గొన్నారు.

## రంజాన్ తోఫాలు పంపిణీ

*జూలూరుపాడు, ఏప్రిల్ 18 - ప్రభాతవార్త:*



మండలంలోని జూలూరుపాడు తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం రంజాన్ పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రంజాన్ తోఫా కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ లావుడ్యా సోనీ, తహసీల్దార్ శారదల చేతుల మీదుగా వీటిని అందించారు. సర్పంచ్ గుండెపిన్ని విజయ, డీటీ కిషోర్, ఆర్ఐ తిరుపతిరావు, జామా మసీద్ కమిటీ అధ్యక్షుడు షేక్ సిద్దిక్, కమిటీ సభ్యులు జానీమియా, షేక్ బాబు, షేక్ బాబాజీ, మస్తాన్, షేక్ సభాని, మహబూబ్, కరీం, యూసఫ్, షఫీ, ముస్లీం సోదరులు పాల్గొన్నారు.

## రాజుగౌడ్‌ను పరామర్శించిన కొత్వాల

*పాల్వంచ, ఏప్రిల్ 18 - ప్రభాతవార్త:*

బీఆర్ఎస్ పార్టీ పాల్వంచ పట్టణ అధ్యక్షుడు మంతపురి రాజుగౌడ్ తండ్రి రాజమల్లు గౌడ్ అనారోగ్యంతో ఇటీవల సిద్దిపేటలో మరణించారు. దశదిన కర్మలు ముగించుకొని పాల్వంచకు వచ్చిన రాజుగౌడ్‌ను వద్దుగూడెంలో ఆయన స్వగృహంలో మంగళవారం డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావుతో పాటు పెద్దమ్మగుడి డైరెక్టర్ ఎస్‌వీఆర్‌కే ఆచార్యులు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మల్లెల శ్రీరాంమూర్తి, పూసల విశ్వనాథం, నాయకులు సందు ప్రభాకర్, జూపల్లి దుర్గాప్రసాద్, నవభారత్ ఆనంద్‌లు కలిసి పరామర్శించారు. అదే విధంగా సంజయ్‌నగర్‌కు చెందిన యాష్ కాంట్రాక్టర్ కొంపెల్లి వెంకన్నకు ఇటీవల యాక్సిడెంట్ అయి డాక్టర్ సోమరాజుదొర ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ సందర్భంగా ఆయన ఆస్పత్రికి వెళ్లి ఆయనను పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.



# ముస్లీం, మైనార్టీల అభివృద్ధి కోసం బీఆర్ఎస్ పార్టీ పెద్దపీట వేస్తోంది

**- రంజాన్ మాసం ముస్లీంలకు పరమ పవిత్రమైన మాసం**

**- ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు**



*కొత్తగూడెం, ఏప్రిల్ 18 - ప్రభాతవార్త:*
ముస్లీం, మైనార్టీల అభివృద్ధి కోసం బీఆర్ఎస్ పార్టీ పెద్దపీట వేస్తుందని నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. కొత్తగూడెం క్లబ్‌లో మంగళవారం రాత్రి ముస్లీం సోదరులకు ఎమ్మెల్యే వనమా ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. రంజాన్ మాసం ముస్లీంలకు పరమ పవిత్రమైందని, ముస్లీం సోదరులకు కొత్తగూడెం పట్టణంలో రూ.70 కోట్ల విలువైన స్థలాన్ని కేటాయించి షాదీఖానా నిర్మాణానికి సహకరించానని అన్నారు. ముస్లీం సోదరులకు ఏ కష్టం వచ్చినా వనమా ఇంటి తలుపు తడితే ఎప్పుడు తెరిచే ఉంటాయని అన్నారు. నా తుదిశ్వాస ఉన్నంత వరకు ప్రజలకు సేవ చేయడమే నా లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘవేందర్‌రావు, సింగరేణి జీఎం బసవయ్య, కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్, జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, ఎంపీపీ బదావత్ శాంతి, మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, బీఆర్ఎస్ నాయకులు కాసుల వెంకట్, ఎంఏ రజాక్, ఎంఆర్‌వోలు వనమా కృష్ణప్రసాద్, శర్మ, నాగరాజు, ఉర్దూఘర్ కమిటీ చైర్మన్ అన్వర్‌పాషా, యూసుఫ్, మసూద్, ఏఎంసీ చైర్మన్ భూక్యా రాంబాబు, సొసైటీ చైర్మన్ మండె వీరహనుమంతరావు, సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్ పటేల్, బీఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# సర్వమత సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం

**-ముస్లీంలకు రంజాన్ తోఫా అందించిన ఎమ్మెల్యే మెచ్చా**

*ములకలపల్లి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :*



సర్వమత సంక్షేమమే పరమావదిగా తెలంగాణ ప్రభుత్వం లక్ష్యంగా పనిచేస్తుందని అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం రంజాన్ పండుగ పురస్కరించుకుని ప్రభుత్వం ముస్లీంలకు పండుగ కానుకగా అందించిన రంజాన్ తోఫాను తహాశీల్దార్ కార్యాలయంలో ఎమ్మెల్యే చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వంలో సీఎం కేసీఆర్ అన్ని వర్గాల వారికి సమప్రాధాన్యత కల్పిస్తున్నారని, పండుగల సమయంలో కానుకలు అందించి గొప్ప మానవతా వాదిగా నిరూపించుకుంటున్నారన్నారు. ముస్లీంలందరూ రంజాన్ పండుగను సుఖసంతోషాలతో జరుపుకోవాలని అందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఇఫ్తార్‌విందులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని, ముస్లీంలు, హిందువులు కలిసిమెలిసి ఉండాలన్నదే ప్రభుత్వ నినాదమన్నారు.

**బీఆర్ఎస్‌ది రైతు ప్రభుత్వం...**

**ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే మెచ్చా**

తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుప్రభుత్వమని ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం మార్కెట్ యార్డు వద్ద ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ రైతులు పండించిన పంటను దళారులకు అమ్మకుండా నేరుగా కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకుని ప్రభుత్వ మద్ధతు ధర పొందాలని సూచించారు. రైతులు పంట అమ్ముకోవడానికి ఇబ్బందులు పడకూడదని ఈ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని, రైతుల సంక్షేమం కోసం అహర్నిశలూ పాటుపడుతున్న వ్యక్తి సీఎం కేసీఆర్ అని కొనియాడారు. కొందరు ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేకపోతున్నారని, ఈ క్రమంలో తప్పుడు ప్రచారాలు ప్రభుత్వంపై చేసి ప్రజలన తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా ప్రజలు బీఆర్ఎస్‌వైపే ఉన్నారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోరంపూడి అప్పారావుతో పాటు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు, ముస్లీం మతపెద్దలు, ముస్లీంలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 21న లోతువాగు రైతువేదికలో వ్యవసాయ న్యాయ సహాయకేంద్రం ప్రారంభం

*కొత్తగూడెం లీగల్, ఏప్రిల్ 18 - ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికారసంస్థ ఆదేశాల మేరకు గ్రామాల్లోని రైతులకు వ్యవసాయ సలహాలు, న్యాయ సహాయంను ఉచితంగా అందించడం కోసంం వ్యవసాయ న్యాయ సహాయ కేంద్రాన్ని ఏప్రిల్ 21న లోతువాగు రైతు వేదికలో ప్రారంభించడం జరుగుతుందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా నుంచి లక్ష్మీదేవిపల్లి మండలంలోని లోతువాగు గ్రామంలోని రైతు వేదిక, మణుగూరు, భద్రాచలంలోని ఐటీడీఏ ఆఫీస్, పర్ణశాలలో ఈ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు ప్రారంభం సంబంధించిన ఏర్పాట్లకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా వ్యవసాయ అధికారి కొర్సా అభిమన్యుడు, డీఆర్‌డీవో మధుసూధనరాజు, డీడబ్ల్యూవో స్వర్ణలత లెనీనా, ఏపీవో ఉదయభాస్కర్, ఐటీడీఏ భద్రాచలం, మున్సిపల్ ఏఈ అధికారులతో సమావేశంను నిర్వహించి క్లినిక్ ఏర్పాట్లను ఆదేశించారు.

# మనోహరంగా రామయ్య కళ్యాణం

*భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :*



భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళ వాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

# పోరాడేది దేశాన్ని రక్షించేది కమ్యూనిస్టులే

**- దేశాన్ని తెగనమ్ముతున్న మోడీ సర్కార్**

**- ప్రశ్నించే గొంతుకులపై బీజేపీ నర్బింధకాండ**

**- మతతత్వ పార్టీ నుంచి దేశాన్ని రక్షించుకుందాం**

**- పాల్వంచ, లక్ష్మీదేవిపల్లిలో సీపీఐ ప్రజాపోరుయాత్ర**

**- పాల్గొన్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు**

*లక్ష్మీదేవిపల్లి /పాల్వంచ, ఏప్రిల్ 18 - ప్రభాతవార్త:*
పోరాడేది, దేశాన్ని రక్షించేది కమ్యూనిస్టులేనని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. సీపీఐ ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రజాపోరు యాత్ర మంగళవారం పాల్వంచలోకి ప్రవేశించింది. ఈ సందర్భంగా స్థానిక అల్లూరి సెంటర్ వద్ద పాల్వంచ నాయకత్వం యాత్ర బృందానికి ఘన స్వాగతం పలికింది. అనంతరం అల్లూరి సెంటర్, నటరాజ్ సెంటర్, శాస్త్రీ రోడ్, రాజీవ్‌గాంధీ మార్కెట్, బస్టాండ్, భద్రాచలం రోడ్ మీదుగా భారీ మోటార్ సైకిల్ రానయలీ జరిగింది. అదే విధంగా లక్ష్మీదేవిపల్లిలోకి టేకులపల్లి మీదుగా సీతారాంపురంకు చేరుకున్న యాత్రకు నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. సీతారాంపురం సభ అనంతరం ఇల్లెందు క్రాస్‌రోడ్ మీదుగా ఏజెన్సీ గ్రామమైన రేగళ్లకు చేరుకుంది. గ్రామ పొలిమేర్లలో మోటార్ సైకిళ్లతో ఘన స్వాగతం పలికారు. అనంతరం రేగళ్ల గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో, పాల్వంచలో జరిగిన సభలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ... కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని ధ్వంసం చేస్తోందని, రిజర్వేషన్లను నిర్వీర్యం చేసేందుకు కుట్ర చేస్తోందని అన్నారు. బీజేపీ ప్రభుత్వం అత్యంత ప్రమాదకరమైన పార్టీ అని, మళ్లీ అధికారంలోకి వస్తే పేద, దళిత, గిరిజన, బడుగు బలహీన వర్గాలకు బ్రతుకు ఉండదన్నారు. అదే విధంగా రాష్ట్రాల హక్కులను హరిస్తూవాటిపై ఉక్కుపాదం మోపుతుందని ఆరోపించారు. ప్రతిపక్షాలను అణిచివేయాలనే ఉద్దేశంతో ఈడీ, సీబీఐ, ఇన్‌కంట్యాక్స్ వంటి సంస్థలను చెప్పు చేతల్లో పెట్టుకొని ప్రతిపక్షాలపై ఉసిగొల్పుతున్నారని



విమర్శించారు. విద్మేశాలతో దేశాన్ని విడగొడుతూ పబ్బంగడుపుకునేందుకు కుట్ర చేస్తున్న బీజేపీని సాగనంపాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. పేదోడి పక్కన వారి సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం పోరాడేది దేశ లౌకిక సమగ్రతను కాపాడటం కోసం పోరాడేది కమ్యూనిస్టులు మాత్రమేనని పునర్ఘాటించారు. దేశంలో అధికారం చలాయిస్తున్న మోడీ ప్రభుత్వం అన్ని ప్రభుత్వ రంగ సంస్థలను దేశ సంపదలను తెగనమ్ముతూ దేశాన్ని సర్వనాశనం చేస్తున్నారని ధ్వజమెత్తారు. పాలకులు విధానాలు ప్రజలకు శాపంగా మారాయని, దేశాన్ని పరిపాలిస్తున్న బీజేపీ సంపన్న వర్గాలకు కొమ్ముగాసూనత పేదవాడిని కటిక దరిద్రులుగా రూపుదిద్దుకున్న భారతదేశం ఇప్పుడు బీజేపీ వల్ల ప్రమాదంలో పడిందని అన్నారు. బీజేపీ విధానాలను ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు బనాయించి నిర్బంధాలు కొనసాగిస్తూ మత పిచ్చితో హత్యలకు పాల్పడుతుందని ఆరోపించారు. మతతత్వ పార్టీ అయినా బీజేపీ, సంపరివార్ శక్తుల నుంచి దేశాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, మతం పేరుతో దేశ ప్రజల మధ్య విభజన తీసుకొచ్చి రాజకీయ లబినద పొందాలని బీజేపీ చూస్తుందని, మత విద్వేషాలు రెచ్చగొడుతున్న బీజేపీని ఇంటికి పంపించడం ఒకే ఒక ఎజెండాతో బీజేపీకు హటావో దేశ్‌కు బచావో నినాదంతో రాష్ట్ర వ్యాప్తంగా వామపక్ష, లౌకిక ప్రజా యాత్రను సీపీఐ నిర్వహిస్తుందని అన్నారు. సీపీఐ ప్రజాపోరుయాత్ర రథ సారధి, జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, సీపీఐ నాయకఉలు కల్లూరి వెంకటేశ్వర్లు, మున్న లక్ష్మీకుమారి, ఏపూరి బ్రహ్మం, ఆకోజు సునీల్‌కుమార్, చంద్రగిరి శ్రీనివాస్, వీసంశెట్టి పూర్ణచంద్రరావులు తదితరులు పాల్గొన్నారు.

**– సీపీఐలో చేరిన పునుకుడు చెలక సర్పంచ్ పాయం కాంతమ్మ**

మండల పరిధిలోని పునుకుడుచెలక సర్పంచ్ పాయం కాంతమ్మ, అబ్బయ్యతో పాటు లక్ష్మీదేవిపల్లి మండలంలోని రేగళ్ల గ్రామానికి చెందిన యువకులు శశి, రాంబాబు, సురేష్, మురళీకృష్ణ, రమణ, ప్రసాద్, శ్రీను తదితరులు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సాబీర్‌పాషా, చంద్రగిరి శ్రీనివాసరావుల సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# నోసియల్ ఇండియా లిమిటెడ్ కంపెనీకి ఎస్‌బీఐటీ విద్యార్థుల ఎంపిక

*ఖమ్మం విద్యావిభాగం, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:*

ప్రముఖ బహుళజాతి కంపెనీ నోసియల్ ఇండియా లిమిటెడ్ కంపెనీవారు స్థానిక ఎస్‌బీఐటీ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన క్యాంపస్ డ్రైవ్‌లో 36 మంది విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. బి.టెక్., సి.ఎస్.ఈ, ఈ.సి.ఈ., ఈ.ఈ.ఈ., మెకానికల్ విద్యార్థులు కోసం కళాశాలలో డ్రైవ్ నిర్వహించి అర్హులైన విద్యార్థులను ఎంపిక చేయడం హర్షనీయం అన్నారు. ఈ డ్రైవ్‌లో భాగంగా మొదట 130 మంది విద్యార్థులు హాజరుకాగా 80 మంది విద్యార్థులు తదుపరి రౌండ్ గ్రూప్ డిస్కషన్‌కు ఎంపికయ్యారని తెలిపారు. ఆర్థిక మాంద్యం ప్రభావం చూపుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో కూడా అత్యధికంగా 10 లక్షల వార్షిక వేతనంతో 36 మంది విద్యార్థులు ఎంపికవడం హర్షింతదగ్గ విషయమన్నారు. తమ విద్యార్థులు చూపిన ప్రతిభ పరిస్థితులను ఆకలింపు చేసుకున్న విధానం అభినందించదగినది అన్నారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ అండ్



కరస్పాండెంట్ డాక్టర్ జి. ధాత్రి మాట్లాడుతూ.. ఈ విద్యా సంవత్సరం విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి 220 ప్లేస్‌మెంట్స్‌తో అగ్రస్థానలో నిలిచారని పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ రాజ్ కుమార్ మాట్లాడుతూ.. ఈ విద్యాసంవత్సరంలో అత్యధిక ట్రైనింగ్ ప్రోగ్రామ్స్ నిర్వహించడం ద్వారా విద్యార్థులు అధిక సంఖ్యలో ఉద్యోగాలు సాధించారని, భవిష్యత్‌లో మరిన్ని కార్యక్రమాలు కొనసాగుతాయన్నారు. అనంతరం నోసియల్ ఇండియా లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్ రామాన్‌గ్రోవర్, ఆపరేషన్స్ హెడ్ కామినిషైని, టెక్నికల్‌లీడ్ రజత్‌షైనీలను సత్కరించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ గంధం శ్రీనివాసరావు, అకాడమిక్ డైరెక్టర్స్ డాక్టర్ ఎ.వి.వి. శివప్రసాద్, జి. ప్రవీణ్ కుమార్, డాక్టర్ జి. సుభాష్ చందర్, జె. రవీంద్రబాబు, టీపీఓలు, ఎన్. సవిత, మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# రామయ్య సేవలో వ్యవసాయ శాఖ స్పెషల్ కమీషనర్ హరికిరణ్

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*



భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారిని వ్యవసాయ శాఖ స్పెషల్ కమిషనర్ చేవూరి హరికిరణ్ దంపతులు సోమవారం ఉదయం దర్శించుకున్నారు. స్వామివారి దర్శనానికి వచ్చిన హరికిరణ్ దంపతులకు అర్చక స్వాములు ఆయనను సాదరంగా ఆహ్వానించి ముందుగా బలపీఠం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం గర్భ గుడిలో ప్రత్యేక పూజలు చేయించారు.



లక్ష్మీ తాయారు అమ్మవారిని, ఆంజనేయస్వామిని దర్శించుకున్న అనంతరం అర్చక స్వాములు స్వామివారి విశిష్టతను తెలియజేసి తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది అగ్గిరాజు, గణేష్, రాంబాబు, రామరాజు, సబ్ కలెక్టర్ కార్యాలయం సంబంధించిన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్ర వారి ఆధ్వర్యంలో బాలుడికి ఆర్థిక సాయం

*సారపాక ప్రభాతవార్త:*

ఐటీసీ అనుబంద సంస్థ అయిన రోటరీ క్లబ్ ఇన్ భద్ర వారి ఆధ్వర్యంలో గాంధీనగర్‌కు చెందిన బాలుడికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్రా, భద్రాచలం మహిళా సమితి సంయుక్త ఆధ్వర్యంలో మహిళల కొరకు నిర్వహించిన మెడికల్ క్యాంపు ఎం.శ్రీను, రాజశ్రీకు చెందిన బాలుడికి ప్రస్తుత వయస్సు ఐదు సంవత్సరాలు, బాలుడికి 15 నెలల నండుడి షుగర్ వ్యాధి సోకిందని, ప్రతి రోజు ఇన్సులిన్ తప్పనిసరిగా నిర్వహించాలని, తమ ఆర్థిక స్తోమత వివరాలను రోటరీ క్లబ్ కార్యదర్శి డాక్టర్ టి.విజయ్‌కుమార్‌కి తెలియజేశారు. చిన్నారి పరిస్థితులను తెలుసుకున్న రోటరీ క్లబ్ వారు వెంటనే ఆ బాలుడికి రూ.10వేలు ఆర్థిక సహాయాన్ని, మూడు నెలలకు సరిపడా మందలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు టిఎస్ భాస్కరరావు మాట్లాడుతూ.. బాలుడి పరిస్థితులను రోటరీ క్లబ్ వారు సహాయం చేయడానికి ముందుకు వచ్చారని, మిగతా దాతలు కూడా బాలుడి ఆరోగ్య నిమితతనం సహాయం చేయాల్సిందిగా కోరారు. విష్ణుదత్, మరదన శ్రీనివాస్, సాయిరాం, ఖాదర్ వలీ పాల్గొన్నారు.



# మహిళలపై పెరుగుతున్న దాడులు అరికట్టడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:*

అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం పట్టణ కమిటీ సమావేశం పుసైల జ్యోతి అధ్యక్షతన మంగళవారం జరగగా సంఘం పట్టణ ప్రధాన కార్యదర్శి డి.సీతాలక్ష్మి మాట్లాడుతూ.. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన 8 సంవత్సరాల కాలంలో మహిళలపై అత్యాచారాలు, లైంగిక దాడులు విపరీతంగా పెరిగాయని, పని ప్రదేశాలలో మహిళలకు రక్షణ కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందాయని విమర్శించారు. నూటికి 60% మంది మహిళలు కుటుంబ బాధ్యత చూస్తున్నారని అన్నారు. కేంద్రం పెంచిన వంట గ్యాస్ ధరలు వల్ల మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. నిత్యవసర వస్తువుల ధరలు, కరెంటు, పెట్రోలు, డీజిల్ ధరలు విపరీతంగా పెరిగాయని అన్నారు. రేషన్



షాపుల ద్వారా అందించవలసిన నిత్యవసర వస్తువులు ఇవ్వకుండా ఒక మనిషికి కేవలం 6 కేజీలు బియ్యం మాత్రమే ఇస్తున్నారు. మనిషికి 6 కేజీలు బియ్యం ఎలా సరిపోతాయని ప్రశ్నించారు. 15 కేజీల బియ్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు. విద్యా, వైద్యం పేద, మధ్యతరగతి మహిళలకు అందని ద్రాక్షాల ఉందని, సరైన వైద్యం అందుబాటులో లేకపోవడం వల్ల మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. మరో పక్క మందులపై జిఎస్టి పెంచడం ద్వారా రేట్లు పెరిగి రోగులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలపై మహిళలు, మహిళా సంఘాలు ఐక్యమై పోరాడాలని పిలుపునిచ్చారు. మహిళలకు రక్షణ ఇచ్చే మహిళా చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఆఫీస్ బేరర్ నాదెళ్ల లీలావతి, జిల్లా కిమటీ సభ్యులు జీవనజ్యోతి, కమిటీ సభ్యులు సున్నం గంగా, రాధా, వనమ్మ, రమణ, గడ్డం నాగలక్ష్మి, పెల్లెం లక్ష్మి కాంత, పుణ్యావతి, సుశీల, మడెం లక్ష్మి, సౌదామని తదితరులు పాల్గొన్నారు.




# పైప్‌లైన్ లీకేజీలను పరిశీలించిన మున్సిపల్ కమీషనర్

*ఖమ్మం కార్పొరేషన్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:*



టౌన్‌ప్లానింగ్, ఇంజనీరింగ్ విజిట్‌లో భాగంగా మంగళవారం మున్సిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి 4,5 డివిజన్లలో పర్యటించి అక్రమంగా నిర్మిస్తున్న నిర్మాణాలను పరిశీలించారు. అదేవిధంగా 6వ డివిజన్‌లో గల మిషన్ భగీరథ పైప్‌లైన్ లీకేజీలను ఎలా సరిచేస్తున్నారో పరిశీలించడంతో పాటు పైప్‌లైన్ రిపేర్ చేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. టీపీవో సాయిరాం, ఆర్ఐ రమేష్, ఎస్ఈ రంజిత్, ఏఈ హుస్సేన్, డిఈ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ ఆధ్వర్యంలో దివ్యాంగులకు బస్‌పాస్టులు పంపిణీ

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



భద్రాచలం ఆర్టీసీ డిపో మేనేజర్ వీ.రామారావు ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఉచిత బస్‌పాసుల పంపిణీ కార్యక్రమం మంగళవారం ప్రారంభించారు. మండల పరిధిలోని లక్ష్మీనగరం గ్రామంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద దివ్యాంగులకు ఉచిత బస్ పాసుల పంపిణీ కార్యక్రమంలో డిపో మేనేజర్ రామారావు పాల్గొని మాట్లాడుతూ .. అర్హత కలిగిన దివ్యాంగులు సదరం సర్టిఫికేట్, ఆధార్‌కార్డ్ జిరాక్స్, పాస్ ఫోటో, ఆన్‌లైన్ ఫీజు రూ.50 చెల్లించి సబ్సిడీతో కూడిన ఉచిత బస్‌పాస్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని దివ్యాంగులకు విజ్ఞప్తి చేశారు. మూడు రోజుల పాటు లక్ష్మీనగరం గ్రామంలో సెర్ప్ ఆధ్వర్యంలో బస్‌పాస్‌ల పంపిణీ కార్యక్రమం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని దివ్యాంగులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సీ.ఐ గౌతమీ, సెర్ప్ ఏపీఎం హేమంతిని, పలువురు ఆర్టీసీ సిబ్బంది, దివ్యాంగులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రంజాన్ కానుకలు పంపిణీ

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*

రంజాన్ పండుగ సందర్భంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి సంవత్సరం రంజాన్ సందర్భంగా పదే ముస్లింలకు రంజాన్ కానుకలను అందిస్తుంది. ఈ క్రమంలో ఈ సంవత్సరం మండలంఓలని నిరుపేద ముస్లింలకు రంజాన్ కానుకలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. హిందువులకు దసరా సందర్భంగా చీరల పంపిణీ, క్రిస్టియన్స్‌కి క్రిస్మస్ సందర్భంగా కానుకల పంపిణీ, ముస్లిములకు రంజాన్ సందర్భంగా కానుకల పంపిణీ చేపడుతూ అన్ని మతాల నిరుపేదలకు చేయూతనందిస్తున్న ఏకైక ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు గోపిరెడ్డి రమణారెడ్డి, ప్రధాన కార్యదర్శి జక్కం సుబ్రహ్మణ్యం, పలువురు సర్పంచులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు నిరుపేద ముస్లింలు తదితరులు పాల్గొన్నారు.




# ఈ నెల 20న ఇఫ్తార్ విందు విజయవంతం చేయాలి

**-మణుగూరు మండల ముస్లీం మైనార్టీ నాయకులు**

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 18: పినపాక నియోజకవర్గంలోని ముస్లీం సోదరులకు పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఈ నెల 20న మణుగూరు ఏరియా పీవీ కాలనీ కమ్యూనిటీ హాల్ నందు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయడం జరిగిందని పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని మణుగూరు మండల ముస్లీం మైనార్టీ నాయకులు యూసఫ్ షరీఫ్, మిల్లత్ కమిటీ అధ్యక్షులు ఇస్మాయిల్‌లు కోరారు. మంగళవారం మణుగూరు ముస్లీం మైనార్టీ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు.



ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని ముస్లీం సోదరులు, పార్టీ శ్రేణులు, ముఖ్య నాయకులు అధిక సంఖ్యలో హాజరు కావాలన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి షేక్ అన్వర్, సిరాజ్, ముస్తాఫా, నూరుద్దీన్, అబీబ్, జావీద్‌పాషా, బాబ్ జానీ తదితరులు పాల్గొన్నారు.

## పలువుర్ని పరామిర్శించిన రేగా సుధారాణి

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 18:



ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు సతీమణి రేగా సుధారాణి మంగళవారం మణుగూరు మండలంలో పర్యటించి పలువుర్ని పరామర్శించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన జయశంకర్‌నగర్ కాలనీకి చెందిన నాగెల్లి సర్వేశ్వర్‌రావును, అనారోగ్యంతో బాధపడుతున్న చింతల దాచమ్మ అనే వృద్దురాలిని పరామర్శించి బియ్యం, ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్, మండల మహిళ నాయకులు గంగారపు రమేష్, కట్టా రాజ్‌కుమార్, తాళ్లపల్లి రజిత, వెంకట్, సతీష్, సుజాత, గోపి, భూమయ్య, సంపత్, నాగరాజు పాల్గొన్నారు.

## ఈ నెల 19 ఇఫ్తార్ విందు జయప్రదం చేయాలి

**-మాజీ ఎమ్మెల్యే పాయం, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య**

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 18:



ఈ నెల 19 మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహకారంతో పినపాక నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఏర్పాటు చేస్తున్న ఇఫ్తార్ విందులో ముస్లీం సోదరులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మ య్యలు కోరారు. మంగళవారం వారు మణుగూరు మండల ముస్లీం మిల్లత్ కమిటీ పెద్దలను, సభ్యులను కలిసి మాట్లాడారు. ఖమ్మం మాజీ ఎంపీ సహకారంతో మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఏర్పా టు చేయనున్న ఇఫ్తార్ విందు విజయవంతం చేయాలని,ఆయా మండలంలోని అన్ని మసీద్‌లలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

## సింగరేణి ఉద్యోగుల శ్రేయస్సే టీబీజీకేఎస్ ధ్యేయం

**-మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు**

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 18:



సింగరేణి ఉద్యోగుల శ్రేయస్సే టీబీజీకేఎస్ ధ్యేయం అని మణుగూరు ఏరియా బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు ఏరియా పీకేఓసీ-2 పవర్ సెక్షన్‌ను సందర్శించి అక్కడ విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలు యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అన్ని వేళలా ఉద్యోగులకు టీబీజీకేఎస్ నాయకత్వం అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాపా శివాజీ, బానోతు కృష్ణ, టంగుటూరి శ్రీనివాస్, ఖాదర్, రమేష్, నగేష్, సందీప్, ఉదయ్, రాంబాబు, మాధవరావు, రామారావు, మధుబాబు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం స్పందించే వరకు వివోఏల పోరాటం ఆగదు

**జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీను గోపాల్**

కరకగూడెం,ప్రభాతవార్త:



ఐకేపీ వివోఏల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించేవరకు నిరవదిక సమ్మె కొనసాగుతుందని ఐకేపీ వివోఏల సంఘం (సిఐటియు) జిల్లా పెక్రటరీ శ్రీనుగోపాల్ తెలిపారు.కరకగూడెం మండల కేంద్రంలో జరుగుతన్న సమ్మె శిభిరాన్ని మంగళవారం ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి తమ న్యాయమైన డిమాండ్లు తీర్చాలని అనేక సార్లు వినతి పత్రాలు నివేదించినా పట్టించుకోని పక్షంలో వీవోఏలు నిరవధిక సమ్మెకు చేయాల్సి న అవసరం వచ్చిందని అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం మొండి వైఖరి వీడి శ్రమకు తగ్గ వేతనం ఇవ్వాలని ఐకేపి వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి,ప్రతి నెల వేతనం వారి వ్యక్తిగత ఖాతాలో జమ చేయాలి.కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలి,పదిలక్షల రూపాయలు సాధారణ భీమా సౌకర్యం కల్పించాలని కోరారు.సెర్ప్ సంస్థ నుంచి ఐడికార్డు మంజూరు చేయాలన్నారు.అర్హులైన వీవోఏలను సీసీలగా పదోన్నతి కల్పించాలి,ఉద్యోగ భద్రత కల్పించాలి,వీవోఏలతో ఆన్‌లైన్ సేవాలు చేయించకూడదు,వీవోఏలకు పనిభారం తగ్గిడంచాలని ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించే వరకు సమ్మెను ఆగదని డిమాండ్ చేశారు..వీవోఏల సమ్మెకు సీఐటియు నాయకులు కొమరం కాంతారావు మద్దతు పలికారు. రామాదేవి, వెంకన్న, పాపారావు, లావణ్య, సునిత.సాంరాజ్యం,లక్ష్మీనారాయణ,మల్లయ్య,తధితరులు పాల్గొన్నారు.

## వీఓఏల సమ్మెకు కాంగ్రెస్ పార్టీ సంఘీభావం

అశ్వాపురం,ఏప్రిల్18,ప్రభాతవార్త



తమ న్యాయమైన డిమాండ్ల సాధనకోసం వీఓఏలు చేస్తున్న సమ్మె మంగళవారం రెండవ రోజుకు చేరింది. కాంగ్రెస్‌పార్టీ మండల నాయకులు వీఓఏల దీక్షాశిబిరాన్ని తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు.ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజలు రోడ్డెక్కి నిరసనలు తెలిపే పరిస్థితి ఏర్పడిందని,ప్రభుత్వం తక్షణమేస్పందించి వీఓఏల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య,బట్టీలగుంపు సర్పంచ్ బట్టా సత్యనారాయణ, మల్లెలమడుగు ఎంపీటీసీ బేతం రామకృష్ణ,నాయకులు బచ్చు వెంకటరమణ,కాకా రాములు,మానాది సైదులు,కొమిరెల్లి సంజీవరెడ్డి,చాప ముత్తయ్య,కలేటి వీరయ్య,చింత రవి,చాప వెంకటేశ్వర్లు,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 20న ఆత్మీయ సమ్మేళనం జయప్రదం చేయాలి

**-మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు**

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 18: ఈ నెల 20న మణుగూరు మండలం విజయనగరం గ్రామంలోని శ్రీ సమ్మక్క సారక్క ఆలయం ప్రాంగణం నందు నిర్వహించనున్న ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలని మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు అన్నారు. ఆయన మంగళవారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, యువజన నాయకులతో కలిసి మణుగూరు పట్టణంలోని శివలింగాపురం, బాపనకుంట, కోటకట్ట, విఠల్‌రావునగర్, శేషగిరినగర్, కొత్తకొండాపురం తదితర ప్రాంతాల్లో ఆయా వార్డుల నందు



పర్యటించి ఆత్మీయ సమ్మేళనానికి తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. తొలుత పార్టీ నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అడపా అప్పారావు, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, బొలిశెట్టి నవీన్, తాళ్లపల్లి యాదగిరిగౌడ్, ఆవుల నర్సింహారావు, హరిప్రసాద్, రమణ, వేము లక్ష్మయ్య, వేమూరి రఘు, సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలపై కమీషనర్‌ను కలిసిన కౌన్సిలర్లు



**ఇల్లెందు, ప్రభాతవార్త :**
ఇల్లెందు మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆయా వార్డు కౌన్సిలర్లు మంగళవారం కమీషనర్ ఎస్‌కె అంకుషావలిని కలిసి విన్నవించారు. 3వ వార్డు కౌన్సిలర్, ఫ్లోర్ లీడర్ కొక్కు నాగేశ్వరరావు, 6వ వార్డు కౌన్సిలర్ లలిత శారద, 7వ వార్డు కౌన్సిలర్ సామల మాధవి రవితేజ, 15వ వార్డు కౌన్సిలర్ చీమల సుజాత రమేష్, 18వ వార్డు కౌన్సిలర్ పాబోలు స్వాతి కిరణ్, 24వ వార్డు కౌన్సిలర్ తారలు కలిసి సమస్యలను విన్నవించారు. 3వ వార్డులో ఫిల్టర్ బెడ్‌లోని ఫిల్టర్లను మరమ్మతులు చేపట్టాలని, భగీరథ నీరు ఇబ్బంది అయితే ఇల్లెందులపాడు చెరువు నీరు సరఫరా అయ్యే విధంగా చూడాలని కోరారు. 6వ వార్డులో బాలగాని రాంబాబు ఇంటి వద్ద గత మూడేళ్లుగా బోర్లు రిపేర్లు చేయడం లేదని, దానిని రిపేరు చేస్తే వేసవిలో ఇబ్బందులు ఉండవని, 150 కుటుంబాలకు నీటి సమస్య ఉండదని తెలిపారు. 7వ వార్డులో మెయిన్‌రోడ్డు మీద పెరుగుతున్న చెట్లు కరెంటు లైన్ కింద బాగా పెరిగి పోయాయని, వార్డుల్లో కూడా పెరిగి పోయిన చెట్లు గాలి దుమారానికి ఏదైనా ప్రమాదం జరిగే అవకాశం ఉందని, ఐదు ఫీట్లకంటే ఎత్తు పెరగని చెట్లు నాటాలని, వీటితో పట్టణంలో వ్యాపారస్తులు కూడా ఇబ్బంది పడుతున్నారని, నీటి సమస్య, వీధిలైట్ల సమస్యను విన్నవించారు. 15వ వార్డులో తాగునీటి సమస్య, వీధి లైట్లు మరమ్మతులు చేయించాలని కోరారు. 18వ వార్డులో తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. 24వ వార్డులో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని వెంటనే పరిష్కరించాలని కోరారు. కౌన్సిలర్ల విన్నపానికి కమీషనర్ సానుకూలంగా స్పందించి వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని కౌన్సిలర్లు తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే సీపీఐ లక్ష్యం



**ఇల్లెందు, ప్రభాతవార్త :**
ప్రజా సమస్యల కోసం పోరాడేది దేశాన్ని రక్షించేది కమ్యూనిస్టులేనని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా అన్నారు. సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజా పోరు యాత్ర మంగళవారం టేకులపల్లి మండలానికి చేరింది. ముందుగా గోలియాతండా నుంచి టేకులపల్లి బోడు రోడ్డు సెంటర్ వరకు ప్రదర్శనగా వచ్చారు. అక్కడ నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. ప్రజలను చైతన్య పరిచి దేశంలో విచ్చినకర శక్తులను అడ్డుకుంటామని తెలిపారు. వ్యవస్థ ఇప్పుడు బీజేపీ కారణంగా ప్రమాదంలో పడిందని తెలిపారు. దేశ ఆర్థిక వ్యవస్థ మోదీ విధానాలలో కుదేలైందని, సంపన్నుల కోసమే బీజేపీ పరిపాలన కొనసాగుతుందని విమర్శించారు. విద్వేషాలు రెచ్చగొడుతున్న బీజేపీని ఇంటికి పంపడమే ఎజెండాగా వామపక్ష లౌకిక ప్రజా యాత్రను సీపీఐ నిర్వహిస్తుందని తెలిపారు. గోలియాతండా మీదుగా టేకులపల్లి, ముత్యాలంపాడు క్రాస్‌రోడ్డు, సులానగర్, సీతారాంపురం, బొమ్మనపల్లి వరకు కొనసాగింది. ఈ యాత్రకు బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి శాలువాలు కప్పి సంఘీభావం తెలిపారు. ముందుగా టేకులపల్లి బోడురోడ్డు సెంటర్లో సీపీఐ జెండాను సాబీర్‌పాషా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర, జిల్లా నాయకులు కల్లూరి వెంకటేశ్వరరావు, ఏపూరి బ్రహ్మం, దేవరకొండ శంకర్, సునిల్, గుగులోత్ రామచందర్, మున్నా, లక్ష్మీకుమారి, రత్నకుమారి, విజయలక్ష్మి, బంధం నాగయ్య, ఐలయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొమ్మెర్ల వరప్రసాద్, బోడ బాలు, బానోత్ రామానాయక్, బానోత్ కిషన్‌నాయక్, తేజావత్ రవినాయక్, సీపీఐ మండల నాయకులు ఎజ్జు భాస్కర్, శ్రీను, భద్రయ్య, శ్రీరాములు, వీరన్న, సుమంత్, కన్నయ్య, నరేష్, రవీందర్, మధు, రాజు, సుభాష్, సతీష్, లక్ష్మణ్, సోని, అరుణ, భారతి, జయమ్మ, మణి, లక్ష్మి పాల్గొన్నారు.

## సీపీఐ ప్రజాపోరు యాత్రకు బీఆర్ఎస్ సంఘీభావం



**ఇల్లెందు, ప్రభాతవార్త :**
కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ పాలనను నిరసిస్తూ సీపీఐ చేపట్టిన ప్రజాపోరు యాత్రలో మంగళవారం నియోజకవర్గంలోని టేకులపల్లి మండల కేంద్రంలోని బోడు రోడ్డు సెంటర్‌కు చేరింది. ప్రజాపోరు యాత్రకు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ సూచనలతో బీఆర్ఎస్ టేకులపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో సీపీఐ ప్రజాపోరు యాత్రకు సంఘీభావం తెలిపారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొమ్మెర్ల వరప్రసాద్ మాట్లాడుతూ మోదీ మోసపూరిత పాలనను, పెరిగిన ధరలను నిరసిస్తూ సీపీఐ చేపట్టిన యాత్ర హర్షణీయమన్నారు. మోదీ ఒంటెద్దు పోకడలతో పేదవాడి నడ్డి విరుస్తూ పేదల బతుకును భారంగా మార్చిన బీజేపీ పాలనను వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి బోడ బాలునాయక్, నాయకులు బానోత్ రామానాయక్, బానోత్ కిషన్‌నాయక్, ఎంపీటీసీ సభ్యుడు జాలాది అప్పారావు, ఉద్యమకారుడు తేజావత్ రవి, కొండబత్తుల శ్యామ్, లక్కినేని రంగా లు పాల్గొన్నారు.

## సింగరేణి రా వాటర్ పైప్‌లైన్ పంపు కనెక్షన్లు తొలగించిన అధికారులు



**ఇల్లెందు, ప్రభాతవార్త :**
సింగరేణి రా వాటర్ పైప్ లైన్కు బైపాస్ రోడ్డు పరిసరాల్లో నివశిస్తున్న వారి పంపు కనెక్షన్లను సింగరేణి సిబ్బంది మంగళవారం తొలగించారు. వేసవిలో నీటి సమస్య ఉంటుందని, రా వాటర్ పైప్ లైన్ ద్వారానే తాము నీటిని వినియోగిస్తున్నామని ఆ ప్రాంత వాసులు అడ్డగించారు. అదే సమయంలో మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు ఈద్గా పనులు పరిశీలించేందుకు వెళ్తుండగా, ఆ ప్రాంత వాసులు ఆయనకు సమస్యను విన్నవించారు. మున్సిపల్ చైర్మన్ సింగరేణి అధికారులతో ఫోన్‌లో మాట్లాడి ఈ ప్రాంతంలో భగీరథ పైపులైన్ వేసే వరకు సింగరేణి రా వాటర్ పైప్‌లైన్ పంపు కనెక్షన్లను తొలగించ వద్దని కోరారు. దానికి అధికారులు కూడా సానుకూలంగా స్పందించడంతో ఆ ప్రాంత వాసులు ఊపిరి పీల్చుకున్నారు.

## జేకే-5 ఓసీలో పర్యటించిన డీడీఎంఎస్ (మైనింగ్)



**ఇల్లెందు, ప్రభాతవార్త :**
ఇల్లెందు ఏరియాలోని జేకే ఉపరితలగనిలో డీడీఎంఎస్ (మైనింగ్) కమలేష్ కుమార్ వర్మ మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా గనిలో బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలను అడిగి తెలుసుకున్నారు. క్వారీలో పర్యటించి భద్రతాపరంగా తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. వివిధ విభాగాలను తనిఖీ చేశారు. అనంతరం గని అధికారులు, సూపర్వైజర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించి భద్రతాపరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలిపారు. ప్రమాదాలు జరగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతతో విధులు నిర్వహించాలని కోరారు. నూతన జేకే ఉపరితలగనికి రావాల్సిన అనుమతుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఏరియా సేఫ్టీ ఆఫీసర్ పంజాల శ్రీనివాసు, ఏజెంట్ బి.వెంకటేశ్వర్లు, కాలరీ మేనేజర్ పూర్ణచందర్, ప్రాజెక్టు ఇంజనీర్ చిన్నయ్య, సేఫ్టీ ఆఫీసర్ శివప్రసాద్, ఎస్ఓ(ఈఅండ్ఎం) నరసింహారావు, సర్వే అధికారి నాగేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.




## వేసవిలో తాగునీటి సమస్య లేకుండా చర్యలు

**ఇల్లెందు, ప్రభాతవార్త :**



వేసవి కాలంలో ఇల్లెందు పట్టణంలో తాగునీటి సమస్య రాకుండా పకడ్బందీ చర్యలు చేపడుతున్నామని, ప్రతీ రోజూ నీరు ఇచ్చే విధంగా అధికారులు చర్యలు తీసుకుంటున్నారని ఇల్లెందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు, కమీషనర్ అంకుషావలి తెలిపారు. మంగళవారం మున్సిపల్ ఇంజనీరింగ్, రెవిన్యూ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పట్టణ ప్రజలకు వేసవి కాలంలో నీటి సమస్య రాకుండా ఉండేందుకు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ సూచనతో నీటి సమస్య రాకుండా ఉండేందుకు చర్యలు తీసుకొని, రోజువారీగా నీటి సరఫరా చేసేందుకు తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. పంపు బిల్లులు కూడా ఆన్‌లైన్లో కట్టించేందుకు చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు. మున్సిపాలిటీ అభివృద్ధికి పట్టణ ప్రజలు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. పంపు బిల్లులు ఆన్‌లైన్లో చెల్లించేందుకు చర్యలు చేపడుతున్నందున అధికారులు ఇంటి వద్దకు వచ్చి సర్వే నిర్వహిస్తారని వారికి పట్టణ ప్రజలు సహకరించాలని తెలిపారు. సర్వేకి వెళ్లే అధికారులు పనిలో అలసత్వం వహించకూడదని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ శంకర్, ఆర్ఐ శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్, రెవిన్యూ డిపార్ట్‌మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఈద్గా స్థలాన్ని పరిశీలించిన మున్సిపల్ చైర్మన్



**ఇల్లెందు, ప్రభాతవార్త :**
రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఈద్గాలో ఇల్లెందు పురపాలక సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టింది. ఈ పనులు ఇల్లెందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు మంగళవారం పరిశీలించారు. ముస్లిం సోదరులు అత్యంత పవిత్రంగా జరుపుకునే రంజాన్ పర్వదినాన్ని ఘనంగా నిర్వహించేకునేందుకు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ సూచనలతో పురపాలక సంఘం సన్నద్ధం అయిందని చైర్మన్ తెలిపారు. రంజాన్ పర్వదినం నాడు ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించే బైపాస్ రోడ్డు, జేకే ఈద్గాలను చైర్మన్ పరిశీలించారు. ప్రార్థనలు చేసేందుకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఆయన వెంట వార్డు కౌన్సిలర్ సయ్యద్ ఆజాం, కోఆప్షన్ సభ్యుడు రబ్బు, బీఆర్ఎస్ నాయకులు ఎర్ర ఈశ్వర్, మెరుగు కార్తీక్, అక్కపల్లి సతీష్, జవాన్ ప్రకాష్‌లు పాల్గొన్నారు.

## మలేరియా కేసుల గుర్తింపునకు ముందస్తు సర్వే

**ఇల్లెందు, ప్రభాతవార్త :**



జిల్లా వ్యాప్తంగా మలేరియా కేసులు అధికంగా నమోదౌతున్న 173 గ్రామాలను వైద్యాధికారులు గుర్తించారు. అందుకోసం ఆయా గ్రామాల్లో ప్రజలం దరికీ రక్త నమూనాలు సేకరించి మలేరియా సంబంధించిన పారాసైట్ ఉన్నదో లేదో అని ప్రత్యేక సర్వే కార్యక్రమం చేపట్టారు. అందులో భాగంగా టేకులపల్లి మండలంలో మూడు మలేరియా ప్రభావిత గ్రామాలను గుర్తించారు. నాగారపుజోగు, సిద్ధారం, మొట్లగూడెం గ్రామాలలో ఇల్లెందు సబ్ యూనిట్ అధికారి హరికృష్ణ ఆధ్వర్యంలో సర్వే కార్యక్రమం మొదలు పెట్టారు. కార్యక్రమంలో పారాసైట్ గుర్తిస్తే వెంటనే ప్రత్యేక చికిత్స అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లెందు సబ్ యూనిట్ అధికారి హరికృష్ణతో పాటు హెల్త్ అసిస్టెంట్లు దసరి రాంబాబు, రమేష్‌బాబు, ఏఎన్ఎంలు మానస, అరుణాదేవి, ఆశా కార్యకర్తలు రమాదేవి, సుశీల, లక్ష్మి పాల్గొన్నారు.

# దేశానికే తెలంగాణ ఆదర్శం

## రంజాన్ తోఫా పంపిణీలో ఎమ్మెల్యే మెచ్చా

దమ్మపేట, ఏప్రిల్ 18 (ప్రభాతవార్త): సంక్షేమ పథకాల అమలులో దేశానికే తెలంగాణ ప్రభుత్వం ఆదర్శంగా నిలుస్తుందని అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులకు ఏర్పాటు చేసిన కానుకలను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మెచ్చా మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని పథకాలు మన రాష్ట్రంలో ఉన్నాయని అన్నారు. రానున్న రోజుల్లో బిఆర్ఎస్ ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని కోరారు. ఇదే క్రమంలో ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ ఎన్నడూ లేని విధంగా బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక పండుగలకు కానుకలు ఇవ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు. మా పూర్తి మద్దతు బిఆర్ఎస్ ప్రభుత్వానికే ఉందని మరలా



ముఖ్యమంత్రిగా కెసిఆర్ని, ఎమ్మెల్యేగా మెచ్చాను తప్పకుండా గెలిపించుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి పైడి వెంకటేశ్వరావు, ఎంపిపి సోయం ప్రసాద్, రావు జోగేశ్వరావు, ఉయ్యాల చిన్నవెంకటేశ్వరావు, దారా యుగంధర్, సైద, వాసు, దస్తగిరి, యార్లగడ్డ బాబు, గోరే, అబ్దుల్‌జిన్నా, ఫియాజ్, నజీర్, అజీమ్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

### అన్నపురెడ్డిపల్లి....

రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు తెలంగాణా ప్రభుత్వం అందించే తోఫాను స్థానికశాసన సభ్యులు మెచ్చా నాగేశ్వరరావు మంగళవారం మండల కేంద్రంలోని రైతువేదికలో అందజేశారు.



మండలంలోని7 మసీదుల పరిధిలో ఉన్న పేద ముస్లిం సోదర, సోదరీమణులకు 234 నూతన వస్త్రాల ప్యాకెట్లు, ఇఫ్తార్ విందుకొరకు 48 వేల రూపాయలను పంపిణీ చేశారు. అనంతరం 12 మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల అభివృద్దే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ పని చేస్తున్నారని, దేశంలో ఏ ప్రభుత్వం అందించని పథకాలను తెలంగాణా ప్రభుత్వం అందిస్తుందని,ఆయన ఋణం తీర్చలేనిదని అన్నారు. అనంతరం మండల పరిధిలోని రాజాపురం గ్రామంలో ఏర్పాటు చేసినధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాలలో తహశీల్దార్ భద్రకాళి, యంపిడిఓ రేవతి, యంపిపి లలిత, జడ్పీటిసి లాలమ్మ, సొసైటీ చైర్మన్ సుధాకరరావు, వైస్ యంపిపి లక్ష్మణరావు, సర్పంచ్ పద్మ,యంపిటిసి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## ఆర్‌టిసి డిపో మేనేజర్‌కు బిజెపి నాయకుల వినతి



దమ్మపేట, ఏప్రిల్ 18 (ప్రభాతవార్త): మండల కేంద్రం దమ్మపేటలో గల ఆర్‌టిసి బస్టాండ్ దుస్థితిపై సత్తుపల్లి డిపో మేనేజర్‌కు మండల బిజెపి నాయకులు వినతిపత్రం అందజేశారు. మంగళవారం డిఎంను కలుసుకున్న నాయకులు బస్టాండ్ పరిస్థితిపై వివరించారు. బస్టాండ్‌ను తిరిగి ఉపయోగంలోకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు భూక్యా ప్రసాదరావు, మండల అధ్యక్షులు దార నాగేశ్వరావు, ఉడతనేని విశ్వేశ్వరావు, డాక్టర్ బాలాజీ, మునుగు రమేష, దాసరి గంగరాజు, నాగరాజు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఐకెపి విఓఎల సమస్యలు పరిష్కరించాలి



అశ్వారావుపేట టౌన్, ఏప్రిల్ 18 (ప్రభాతవార్త): ఐకెపి విఓఎల దీర్ఘ కాలిక సమస్యలు పరిష్కరించాలని అశ్వారావుపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ ఎంపిటిసి వేముల భారతి ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద విఓలు చేస్తున్న సమ్మె మంగళవారం నాటికి 2వ రోజుకు చేరుకుంది. ఈ క్రమంలో సమ్మెశిబిరంలో పాల్గొన్న ఆమె వారికి సంఘీభావం తెలిపారు. అనంతరం భారతి మాట్లాడుతూ విఓఎలను సెర్ప్ ఉద్యోగులగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, ఐడి కార్డులు ఇవ్వాలని, పదోన్నతులు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో షాహీనా, శివకుమారి, బుజ్జి, బేబి, కృష్ణవేణి, రేవతి తదితరులు పాల్గొన్నారు.

## పేటలో జలగం జన్మదిన వేడుకలు



అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 18 (ప్రభాతవార్త): మాజీ కొత్తగూడెం ఎమ్మెల్యే జలగం వెంకట్రావు జన్మదిన వేడుకలను మండల కేంద్రం అశ్వారావుపేటలో ఘనంగా నిర్వహించారు. స్థానిక లక్ష్మి శ్రీనివాస థియేటర్‌లో జలగం యువసేన అధ్యక్షులు చిక్కం గోపాలకృష్ణ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి యుఎస్ ప్రకాషరావు, మందపాటి మోహన్‌రెడ్డి, సత్యవరపు సంపూర్ణ, నాయుడు శ్రీను, ఫకీరయ్య, గాడిచర్ల ఏసు, భరత్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ కానుకలు పంపిణీ



అశ్వారావుపేట రూరల్, (ప్రభాతవార్త): రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులకు ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన పండుగ కానుకలను మంగళవారం పంపిణీ చేయడం జరిగింది. తహశీల్దార్ కార్యాలయంల ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పండుగ కానుకలను పంపిణీ చేసిన అనంతరం మెచ్చా మాట్లాడుతూ మైనార్టీల అభివృద్ధికి వేలకోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్న ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వమని అన్నారు. ఈ క్రమంలో నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో షాదీఖానాల ఏర్పాటు కొరకు నిధులు మంత్రిని తాను కోరడం జరిగిందని త్వరలో అవి కూడా మంజూరి అవుతాయన్నారు. రానున్న రోజుల్లో కెసిఆర్‌ను మరోసారి ఆశీర్వదించాలని అన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, జెడ్పీటిసి చిన్నంశెట్టి వరలక్ష్మి, ముస్లిం మత పెద్దలు, పాల్గొన్నారు.

## తల్లాడలో ఎన్నికల వాతావరణం

తల్లాడ, ఏప్రిల్ 18, (ప్రభాతవార్త)



సార్వత్రిక ఎన్నికలకు ఆరు నెలలకు పైగా గడువు ఉన్న ఒక్కసారే తల్లాడలో ఎన్నికల వాతావరణం కొట్టొచ్చినట్లుంది. మంగళవారం తల్లాడలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం అనంతరం బీఆర్ఎస్ అధ్యక్షుడు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి సభకు అధ్యక్షత వహించి అధికారులను, ప్రజాప్రతినిధులను వేదిక పైకి ఆహ్వానించి ఎమ్మెల్యే సండ్ర నియోజకవర్గాన్ని అడ్డుపెట్టుకుని అభివృద్ధిపై దృష్టి సారించారని, రైతు పండించిన వరి పంటకు కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బంది లేకుండా ఖాళీ సంచులను అందించటంలో చేసిన కృషి అమోఘం అని రాబోయే ఎన్నికల సీజన్ కావడంతో ఎమ్మెల్యేను ఆశీర్వదించాలని కోరారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ మాజీ ఎంపి పొంగులేటిపై తీవ్ర విమర్శలు చేశారు. రెండు రోజుల క్రితం ఎమ్మెల్యే సండ్ర పొంగులేటి జిల్లాలో ఉన్న జనరల్ స్థానాల్లో అభ్యర్థులను ప్రకటించకుండా రిజర్వ్ స్థానాల్లో అభ్యర్థులను ప్రకటించటం చూస్తే ప్రధానంగా పొంగులేటి సత్తుపల్లి నియోజకవర్గంపై క సితో ఉన్నారనే గుసగుసలు వినవస్తుండగా ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం ఎన్నికల వాతావరణాన్ని సృష్టించడమే గాక అభివృద్ధి చేస్తున్న కేసీఆర్ ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. కేసీఆర్‌ను ఆశీర్వదిస్తే తమకు ఓట్లు వేస్తారనే భావనతో సండ్ర ఉండగా, సండ్ర మాత్రం ప్రధానంగా అభివృద్ధి కార్యక్రమాల ద్వారానే తనకు ఓట్లు వస్తాయనే భావనతో ముందుకు సాగుతున్నట్లు తెలుస్తుంది. ఏది ఏ మైనా నాల్గవ సారి బరిలో దిగుతున్న ఎమ్మెల్యే సండ్రకు నియోజకవర్గ ప్రజలు ఏ విధంగా మద్దతు ఇస్తారో వేచిచూడాల్సి ఉంది.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు



అశ్వారావుపేట రూరల్, (ప్రభాతవార్త): మండల పరిధిలోని నారాయణపురం విశాల సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. మంగళవారం ఈ కొనుగోలు కేంద్రాన్ని జెడ్పీటిసి చిన్నంశెట్టి వరలక్ష్మి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ క్రమంలో నారాయణపురం సహకార సంఘ అధ్యక్షులు నిర్మల పుల్లారావు మాట్లాడుతూ ఈ కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కంగాల పరిమేష్, సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అధికార ప్రతినిధిగా యుఎస్ ప్రకాషరావు



అశ్వారావుపేట రూరల్, (ప్రభాతవార్త): బిఆర్ఎస్ పార్టీ జిల్లా అదికార ప్రతినిధిగా ఉపాధ్యాయుల సూర్య ప్రకాషరావు నియామకం కావడం జరిగింది. కాగా మంగళవారం మండల పార్టీ అధ్యక్షులు బండి పుల్లారావు ఆధ్వర్య ంలో మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరావును దమ్మపేట మండలంలోని గండుగులపల్లిలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. కాగా యుఎస్‌కు శాలువా కప్పి తుమ్మల అభినందించారు. పార్టీ బలోపేతానికి క్షేత్రస్థాయిలో ప్రతీ ఒక్కరూ కృషిచేయాలని అన్నారు.

## డియంహెచ్ఓ ఆకస్మిక తనిఖీ

అన్నపురెడ్డిపల్లి, ఏప్రిల్ 18, (ప్రభాతవార్త)

జిల్లా వైద్యాధికారి శిరీష యర్రగుంటలో నిర్వహిస్తున్న ఆరోగ్యమహిళా కేంద్రాన్ని, పెంట్లం గ్రామంలోనిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాన్ని మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూఆరోగ్య తెలంగాణా సాధించేందుకు తెలంగాణా ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని మండలంలోనిమహిళలు వినియోగించుకోవాలని కోరారు. గ్రామాలలో షుగర్, బిపి, థైరాయిడ్ వంటివి ఉన్న వారిని గుర్తించిప్రాథమిక దశలోనే తగిన వైద్యం అందిస్తే అదుపులో ఉంటాయన్నారు. కంటి వెలుగు శిబిరంలో కంటి పరీక్షలుఎలా చేస్తున్నారు, అర్హులైన వారికి కంటి అద్దాలు పంపిణీ చేస్తున్నారా.. లేదా.. అని అడిగి తెలుసుకున్నారు.

# బాధితులకు అండగా బిఆర్ఎస్ పార్టీ

-ఆపదలో ఉన్నవారిని ఆదుకోండి-మాజీ ఎంపిలు రాజకీయం చేయడం సిగ్గుచేటు-చివరి వరకు బాధితులకు అండగా ఉంటాం



కారేపల్లి, ప్రభాతవార్త, ఏప్రియల్ 18

చీమలపాడు సిలిండర్ పేలిన సంఘటనను మాజీ ఎంపిలు రాజకీయం చేయడం సిగ్గుచేటని, శవాలపై పేలాలు ఏరుకునే ప్రయత్నం ప్రతిపక్షాలు చేస్తున్నాయని జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు తాతా మధుసూదన్‌రావు అన్నారు. సింగరేణి మండలం గేటుకారేపల్లిలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారిని ఆదుకోవాలని గానీ, కొందరు రాజకీయ నాయకులు శవాలమీద పేలాలు ఏరుకునే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. అనుకోకుండా జరిగిన ఘటనను రాజకీయం చేయడం సబబు కాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశాల మేరకు జిల్లాలో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని దానిలో బాగంగా చీమలపాడులో సిలిండర్ పేలుడు ఘటన దురదృష్టకరమన్నారు ఈ ఘటనలో నలుగురు ప్రాణాలు కోల్పోవడం, ముగ్గురు అంగవైకల్యం చెందడం, వారిలో ఓ విలేకరి, పోలీసు కానిస్టేబుల్, పార్టీ కార్యకర్త ఉన్నారన్నారు. ఘటన జరిగిన తరువాత వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములునాయక్, ఎంపి నామా నాగేశ్వరరావు స్పందించి గాయపడ్డ వారికి వైద్య సహాయం చేస్తూ బాదిత కుటుంబాలను ఆర్థికంగా ఆదుకున్నారు. ఈ విషయాన్ని ప్రజాప్రతినిధులం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లగా మృతిచెందిన వారికి రూ. 10లక్షలు అందించేందుకు ప్రణాళిక సిద్ధం చేసామని రెండురోజుల్లో బాదిత కుటుంబాలకు అందజేస్తామన్నారు. అదేవిధంగా మృతి చెందిన కుటుంబాలలో ఒకరికి ఉద్యోగం ఇప్పించే ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు. కాగా క్షతగాత్రులైన వారికి కాళ్లు తొలగించిన క్రమంలో కృత్రిమ కాళ్లు అమర్చేందుకు ప్రయత్నిస్తామన్నారు. ఈ సంఘటనను పార్టీ నాయకులంతా విషాదంగా బావిసు _న్నామన్నారు. మాజీ కేంద్ర మంత్రి రేణుకాచౌదరి ధర్నా చేయడం సిగ్గుచేటని, ఒకపూటలో వచ్చి స్టేట్‌మెంట్ ఇచ్చి వెళ్లి పోతే వారి వెంట ఎవరుంటారని ప్రశ్నించారు. మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వచ్చి ఏదో కొంత పైకం ఇచ్చి మేమే గొప్ప అని మృతి చెందిన వారందరిదీ రాజకీయ హత్యలు అని చెప్పడం సరికాదన్నారు. బిఆర్ఎస్‌పార్టీకి కార్యకర్తలు, నాయకులు అండగా ఉంటారని, చీమలపాడు ఘటన ఆధారం చేసుకుని ప్రతిపక్షాలు రాజకీయం చేయడం మానుకోవాలని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో పార్టీ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి వెంకట రమణ, ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్లు, మండల పార్టీ అధ్యక్షులు పెదబోయిన ఉమాశంకర్, వైస్ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, సంత ఆలయ చైర్మన్ అడ్డగోడ అయిలయ్య, సొసైటీ చైర మ్రన్ దుగ్గినేని శ్రీనివాసరావు, ముత్యాల వెంకట అప్పారావు, ముత్యాల సత్యనారాయణ, అజ్మీర వీరన్న, బత్తుల శ్రీనివాసరావు, మండల ఎంపిటిసిల సంఘ అధ్యక్షులు దారావత్ పాండ్యానాయక్, సర్పంచ్‌లు మాలోతు కిషోర్, బానోతు కుమార్, మండల బిసి సెల్ అధ్యక్షులు పిల్లి వెంకటేశ్వర్లు, రూప్లా నాయక్, యర్రబెల్లి రఘు, సాయిన్ని తిరుపతయ్య, చెరుకూరి వెంకటేశ్వర్లు, గుడిపూడి నర్సయ్య, మర్రి నాగేశ్వరరావు, వీరభద్రం, తదితరులు పాల్గొన్నారు.

# విభిన్న సంస్కృతులను ప్రపంచానికి పరిచయం చేసిన భారత్

### -షాదీఖానాలో ముస్లిం కుటుంబాలకు రంజాన్‌తోఫా పంపిణి





కారేపల్లి, ప్రభాతవార్త, ఏప్రియల్ 18

వివిధ సంస్కృతి,సాంప్రదాయాలకు నిలయంగా మారిన భారతదేశాన్ని ప్రపంచానికి మార్గదర్శకంగా చూపెడుతుందని మండల అబివృద్ధి అధికారి చంద్రశేఖర్ అన్నారు, కారేపల్లిలో జమా మసీదుకమిటి అద ్యక్షులు ఎస్‌కె గౌసుదీ ్దన్ పర్యవేక్షణలో మండల అదికారులు ముస్లిం కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా అందజేసే రంజాన్‌తోఫాను పంపిణీ చేసారు. ఎంపిడివో మాట్లాడుతూ మనం భిన్నత్వంలో ఏకత్వంలా మన సంస్కృతీ సాంప్రదాయాలకు అనుగుణంగా అన్ని మతాలకు ప్రాదాన్యతనిస్తూ ప్రబుత్వం కార్యక్రమం ఏర్పాటుచేయడం అబినందనీయమన్నారు హిందవులకు దసరా దీపావళి, ముస్లింలకు రంజాన్,క్రైస్తవులకు క్రిస్మస్ కానుకలు ప్రభుత్వం అందజేస్తుందన్నారు, ఈ పండుగలను అన్ని మతాల వారు కలిసిమెలిసి చేసుకుంటూ ఇతర మతాలను గౌరవిస్తూ స్నేహితులుగా ఉంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వాంకుడోతు జగన్,మండల బిఆర్ఎస్ అధ్యక్షులు పెదబోయిన ఉమాశంకర్, బానోతు కుమార్, దేగల ఉపేందర్, మర్సకట్ల రోశయ్య, గంగరబోయిన సత ్యం, ఎంఆర్వో శ్రీనివాసరావు, జమా మసీదు కమిటి అధ్యక్షులు గౌసుద్దీన్, ఎండి యాకూబ్‌ఆలీ, ఖలీలుల్లాఖాన్, ఎస్‌కె అంకుష్, మహ్మద్‌పాషా, యాకూబ్‌పాషా, జాకీర్, మునావర్, అబ్దుల్ వాహిద్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టును పరామర్శించిన తాతా మధు

కారేపల్లి, ప్రభాతవార్త, ఏప్రియల్ 18



చీమలపాడు ఆత్మీయ సమ్మేళనంలో సిలిండర్ పేలిన ఘటనలో గాయాలపాలైన జర్నలిస్టు తేళ్ల శ్రీనివాస్‌ను మంగళవారం గేటుకారేపల్లిలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్‌రావు, నేతలు పరామర్శిం చారు. జరిగిన సంఘటన విషయాన్ని అడిగి తెలుసుకుని పార్టీ పరంగా అండగా ఉంటామని అధైర్య పడవద్దని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి వెంకట రమణ, ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్లు, పార్టీ అధ్యక్షులు పెదబోయిన ఉమాశంకర్, వైస్ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, ‾ అడ్డగోడ అయిలయ్య, దుగ్గినేని శ్రీనివాసరావు, ముత్యాల వెంకట అప్పారావు, ముత్యాల సత్యనారాయణ, అజ్మీర వీరన్న, బత్తుల శ్రీనివాసరావు, దారావత్ పాండ్యానాయక్, సర్పంచ్‌లు మాలోతు కిషోర్, బానోతు కుమార్, పిల్లి వెంకటేశ్వర్లు, రూప్లా నాయక్, యర్రబెల్లి రఘు, సాయిన్ని తిరుపతయ్య, చెరుకూరి వెంకటేశ్వర్లు, గుడిపూడి నర్సయ్య, మర్రి నాగేశ్వరరావు, వీరభద్రం, తదితరులు పాల్గొన్నారు

## ఆరోగ్య మహిళ ద్వారా మహిళలకు ఎన్నో ప్రయోజనాలు

వైరా, ఏప్రిల్18,ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఆరోగ్య మహిళ కార్యక్రమం ద్వారా మహిళలకు అనేక ప్రయోజనాలు ఉన్నాయని జిల్లా స్త్రీ శిశు సంక్షేమశాఖ అధికారి సంధ్యారాణి పేర్కొన్నారు. మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని మండల ప్రత్యేక అధికారి హోదాలో ఆమె సందర్శించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో 8 రకాల వ్యాధులకు పరీక్షలు నిర్వహించారు. వివిధ రకాల అవసరాలు ఉన్న 24 మంది మహిళలను జిల్లా ఆసుపత్రికి పంపించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్య మహిళ కార్యక్రమాలు ద్వారా అందే వైద్యసేవలు మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిడిపివో శారద శాంతి, స్థానిక ప్రభుత్వ వైద్యులు తాతా ఉదయలక్ష్మి, డాక్టర్ దేవిశ్రీ, ఏసిడిపివో ధనమ్మ, అంగన్‌వాడీ సూపర్‌వైజర్‌లు పి.మాలతికుమారి, బీజాన్‌బీ, సరిత, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.




## అష్ణగుర్తిలో కంటి వెలుగు ప్రారంభం



వైరారూరల్, ఏప్రిల్18,ప్రభాతవార్త:

వైరా మండలం అష్ణగుర్తి గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ ఇటికల మురళి మంగళవారం ప్రారంభించారు. వారం రోజుల పాటు కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహించి గ్రామంలో ప్రజలందరికి పరీక్షలు చేసి అవసరమైన కళ్ళజోళ్ళు అందజేస్తారని తెలిపారు. కావున ప్రజలందరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. కంటి వెలుగు కార్యక్రమంలో డాక్టర్ నల్లమల బాంధవి, లయన్ కంటి హాస్పిటల్ నిర్వాహకులు ఆప్తాలమిస్ట్ డాక్టర్ వుంద్రు శ్యామ్‌బాబు, సూపర్‌వైజర్ కనకలూరు, ఏఎన్ఎం అరుణకుమారి, బేబిరాణి, గ్రామపంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్, వార్డు సభ్యులు, ఆశా వర్కర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం పేదలకు దుస్తుల పంపిణీ



వైరా, ఏప్రిల్18,ప్రభాతవార్త:

రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని వైరాలోని తహశీల్దార్ కార్యాలయంలో ప్రభుత్వం ముస్లీం సోదరీ సోదరీమణులకు అందించే దస్తులను మంగళవారం తహశీల్దార్ అరుణ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలోవైరా మున్సిపాల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, వైరా ఎంపిపి వేల్పుల పావని, వైరా మార్కెట్ కమిటీ చైర్మన్ బిడికె.రత్నం, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు షేక్ లాల్‌మహ్మద్, బిఆర్ఎస్ నాయకులు మరికంటి శివ తదితరులు పాల్గొన్నారు.

## వేడుకకు హాజరైన విజయాభాయి



కారేపల్లి, ప్రభాతవార్త, ఏప్రియల్ 18

సింగరేణి మండలం మంగలితండాలో దారావత్ వినోద్–సౌజన్యల కుమారుని పుట్టు వెంట్రుకల వేడుకకు వైరా నియోజకర్గ పొంగులేటి వర్గ అభ్యర్థి బానోతు విజయాబాయి,నేతలు హాజరై ఆశీర్వదించారు. ఆ మార్గంలో వెళుతున్న క్రమంలో మొక్కజొన్న రైతుల వద్దకు వెళ్లి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు సరైన ధరలు లేక రైతులు ఇబ్బంది పడుతున్నారని గిట్టు బాటు ధర ఇచ్చి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. రాబోయే రోజుల్లో పొంగులేటి నాయకత్వంలో మంచి రోజులు వస్తాయని రైతులకుభరోసా ఇచ్చారు. అనంతరం చీమలపాడు సిలిండర్ పేలిన ఘటనలో గాయపడ్డ విలేకరి తేళ్ల శ్రీనివాస్‌ను పరామర్శించారు ఈ కార్యక్రమంలో ఇమ్మడి తిరుపతిరావు, మల్లెల నాగేశ్వరరావు, మాదారం సర్పంచ్ అజ్మీర నరేష్‌నాయక్, ఎండి హనీఫ్, లాకావత్ గోపి తదితరులు పాల్గొన్నారు.

## యర్రబోయినపల్లిలో ఆత్మీయ సమ్మేళనానికి ఆహ్వానం

*కల్లూరు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త*

ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సారథ్యంలో కల్లూరు మండల బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం మండలంలో చెన్నూరు, పెద్దకోరుకొండి గ్రామాల మధ్య ప్రధానరహదారి పక్క ఆవరణలో జరుగుతున్న సమ్మేళనానికి ప్రతి ఒక్కరు కుటుంబ సమేతంగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సోమవారం గ్రామ సర్పంచ్ సింగిశాల పద్మ ప్రసాద్ ఆధ్వర్యంలో ఎంపిపి బీరవల్లి రఘు ముఖ్య అతిథిగా పాల్గొని స్థానిక నాయకుల సహకారంతో ఇంటింటికి ఆహ్వాన కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా గ్రామంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. యర్రబోయినపల్లి ఒ మారుమూల గ్రామమైనప్పటికి సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సహకారంతో అభివృద్ధితో ఉరకలెత్తిస్తున్నారన్నారు. ఆత్మీయ సమ్మేళనానికి ప్రతి ఒక్కరు హాజరు కావాలని కోరారు. ఇంటింటికి సంక్షేమ పథకాలు వివరిస్తూ ఆత్మీయ సమ్మేళనానికి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పుసులూరి శ్రీనివాసరావు, రేషన్ డీలర్ల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు, కల్లూరు మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు



సింగిశాల ప్రసాద్, పోట్రు రామకృష్ణ, కాకర్ల రామకృష్ణ, పోట్రు కిరణ్, పోట్రు బుచ్చయ్య, ఆత్మ డైరెక్టర్ నల్లగట్ల పంతులు, కొంగల లేహం, తాళ్ళ నరసింహారావు, కోట శ్రీనివాసరావు, కొడవటి సుబ్బారావు, నల్లగట్ల కృష్ణయ్య, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## చెన్నూరులో ఆరోగ్య మహిళా కార్యక్రమం

*కల్లూరు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త*



మండల పరిధిలోని చెన్నూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ప్రభుత్వం ప్రవేశపెట్టిన 8 రకాల ఆరోగ్య సమస్యల గురించి ఉచిత మందులు, ఉచిత ఆరోగ్య పరీక్షలు ప్రత్యేక సిబ్బంది ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ డిఆర్డిఏ అధికారి మెరుగు విద్యాచందన, మండల పరిషత్ అభివృద్ధి అధికారి రవి, డాక్టర్ ఇనత్ తప్పంతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. మొత్తం 100 మంది హాజరయ్యారు. మహిళా సంఘాల సభ్యులు రిఫరల్ కేసుల గురించి 12 రెఫరల్ ఖమ్మం పంపించటం జరిగింది. తెలంగాణ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ కల్లూరు అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ ఎం. వెంకట రామారావు, కమ్యూనిటీ కోఆర్డినేటర్ వెంకటేశ్వర్లు, సిడిపిఓ కృష్ణకుమారి, అడిషనల్ సిడిపిఓ వరలక్ష్మి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ స్టాలిన్, గ్రామపంచాయితీ సెక్రటరి నాగేశ్వరరెడ్డి, ఆశా కార్యకర్తలు, ఎఎన్ఎంలు, వైద్య సిబ్బంది, శ్రీకర్, గ్రామ దీపికలు రజిత, కళావతి, నాగమణి, అరుణ, జ్యోతి, మణి, రామలక్ష్మి, వెంకట్రావమ్మ పాల్గొన్నారు.

## పూలే గురుకుల పాఠశాలలో లంచ్ హౌర్ నిరసన



*పెనుబల్లి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త*

సమ్మర్ క్యాంప్ రద్దు చేయాలని, ఉపాధ్యాయుల అంగీకారం లేకుండా బలవంతంగా క్యాంప్‌లు నిర్వహించరాదని కోరుతూ మండల పరిధిలోని కుప్పెనకుంట్ల జ్యోతిభాపూలే గురుకుల పాఠశాల నందు మంగళవారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సూర్యారావు, డి. సురేష్, అజయ్, కె. శ్రీనివాస్, బి. కృష్ణ, జాను తదితరులు పాల్గొన్నారు. నిరసనకు టిఎస్ యూటిఎఫ్ ఖమ్మం జిల్లా కార్యదర్శి వివి. రామారావు, జిల్లా పూర్వ కార్యదర్శి ఎం. నరసింహారావు పాల్గొని పెనుబల్లి మండల శాఖ తరపున సంఘీభావం తెలిపారు.

## అధికార దుర్వినియోగం

*పెనుబల్లి రూరల్, , ప్రభాతవార్త:*

పెనుబల్లిలో ఇటీవల వివిధ కోటాలలో కేటాయించిన నిధులను అధికార పార్టీల నాయకులు దుర్వినియోగం చేస్తున్నారు. పెనుబల్లి గ్రామ పంచాయతీలో అభివృద్ధి పేరిట నిర్మిస్తున్న సీసీ రోడ్ల నిర్మాణాలు గ్రామంలో అవసరమైన అంతర్గత రహదారులకు కాకుండా బీఆర్ఎస్‌పార్టీ నాయకులు ప్రైవేటు వెంచర్ డవలప్ మెంట్ కోసం గ్రామ పంచాయతీ నిధులతో కనీసం ఒక ఇల్లు కూడా లేని చోట భీడు భూమిలో సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టారు. గ్రామంలో సరైన రోడ్డుమార్గం లేక నాయకపోదు బజార్, అంబేద్కర్ కాలనీ, బీసీ కాలనీ మరియు తూర్పు బజారు, రజక బజార్ ప్రాంత ప్రజలు నానా ఇబ్బందులకు గురవుతుంటే వారి సమస్యలను ఏ మాత్రం పట్టించుకోకుండా వారి







సొంత ప్లాట్స్ రేట్లు పెంచుకోవడం కోసం గ్రామ పంచాయతీ నిధులు దుర్వినియోగం చేయడమేంటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

**కేంద్ర ప్రభుత్వం నిధులు దుర్వినియోగం చేస్తున్నారు:**

***బొర్రా నర్సింహారావు, బీజేపీ మండల అధ్యక్షుడు***

కేంద్ర ప్రభుత్వం నుంచి గ్రామ పంచాయతీకి మంజూరైన నిధులు అధికార పార్టీ నాయకులు వారి స్వార్థం కోసం దుర్వినియోగం చేస్తున్నారు. గ్రామంలో నాయకపోదు బజార్, బీసీ కాలని, రజక వీధి, తూర్పు బజారులలో ప్రజలు రోడ్ల సౌకర్యం లేక నానా ఇబ్బందులు పడుతున్నారని, అలాంటి ప్రాంతాల్లో రోడ్లు వేయకుండా వారి ఇష్టాను శారం వారి భూముల రేట్లు పెంచుకోవడం అవసరం లేని చోట్ల రోడ్ల నిర్మాణం చేపట్టి నిధులను దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు.

## ప్రయాణీకుల భద్రతే ముఖ్యంగా పనిచేస్తున్న ఆర్టిసి



*కల్లూరు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త*

వేసవిలో ప్రయాణీకుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఆర్టిసి, సత్తుపల్లి డిపో వారు ప్రయాణీకులకు ఉచితంగా 50 రోజుల పాటు మజ్జిగ పంపిణీ చేయటం అభినందనీయం అని రూరల్ సీఐ హనూక్ అన్నారు. మంగళవారం నూతన బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన ప్రయాణీకులకు ఉచిత మజ్జిగ పంపిణీని డిపో మేనేజర్ యు. రాజ్యలక్ష్మితో కలసి ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ టీఎస్ ఆర్టిసి సత్తుపల్లి డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి ప్రయాణీకుల భద్రతే లక్ష్యంగా 50 రోజుల పాటు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేయటం, అదే విధంగా చల్లని మినరల్ వాటర్ ఏర్పాటు చేయటం చాలా మంచి విషయమన్నారు. ఇలాంటి కార్యక్రమాలకు సహకరిస్తున్న సర్పంచ్ లక్కినేని నీరజారఘుకు గ్రామస్తులకు, పోలీస్ వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. సిఐ హనూక్‌ను దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిఎంఈ మునీర్ పాషా, ఆర్టిసి సిబ్బంది కిన్నెర ఆనందరావు, కంచి శాంసన్, మరకాల రత్నాకర్, నల్లగట్ల మారేశ్వరరావు, నల్లగట్ల కోటేశ్వరరావు, రాయల సుందరం, ప్రయాణీకులు పాల్గొన్నారు.

## 20న జరిగే ధర్నాను జయప్రదం చేయండి



*తల్లాడ, ఏప్రిల్ 18, ప్రభాతవార్త*

తల్లాడలో ప్రజాపంథా, ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో మంగళవారం ఇంటింటి సర్వే నిర్వహించారు. ఇళ్ళ స్థలాలు లేనటువంటి వారికి ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని, స్థలం ఉన్నటువంటి వారికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రూ. 10 లక్షలతో ఇల్లు నిర్మించాలని, ఈ నెల 20వ తేదీన తల్లాడ తహశీల్దార్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎస్‌కె. లాల్‌మియా, తల్లాడ మండల కార్యదర్శి కొండే వెంకటేశ్వర్లు, హమాలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి. శ్రీనివాసరావు, రవి, రామకృష్ణ, నరేష్, నాగేశ్వరరావు, రాఘవ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధిపై ప్రతి ఒక్కరు అవగాహన పెంపొందించుకోండి



*తల్లాడ, ఏప్రిల్ 18, ప్రభాతవార్త*

క్షయ వ్యాధిపై ప్రతి ఒక్కరు అవగాహన పెంపొందించుకోవాలని డాక్టర్ రత్న మనోహర్ అన్నారు. మండల పరిధిలోని బిల్లుపాడు గ్రామంలో క్షయ వ్యాధిపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ క్షయ వ్యాధి లక్షణాలు ఉన్న వ్యక్తులు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరీక్షించుకోవాలని, ఉచితంగా మందులు ఇస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ భాస్కర్, టీడి నోడల్ పర్సన్ పెద్ద పుల్లయ్య, టిబి ట్రీట్మెంట్ సూపర్‌వైజర్, ల్యాబ్ సూపర్‌వైజర్ సంజయ్‌కుమార్, ఎఎన్ఎం ఆదిలక్ష్మి, శ్రావణి, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



*పెనుబల్లి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త*

మండలంలో యాసంగి వరి పంట కోతలు ప్రారంభం కావడంతో మంగళవారం ఎంపిపి లక్కినేని అలేఖ్య రామచంద్రరావు బంజర ఎంపిటిసి సోమరాజు రమాదేవితో కలిసి యడ్ల బంజర్ గ్రామంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. రమాదేవి మాట్లాడుతూ దళారులను నమ్మి పంటను అమ్మి నష్టపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజిని సునీత, బీఆర్ఎస్ నాయకులు యడ్ల సుబ్బారావు, జంపా వీయన్నబాబు, ఏపిఎం పుల్లారావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మాధవచారి కుటుంబాన్ని పరామర్శించిన డాక్టర్ మట్టా

*సత్తుపల్లి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:*

సత్తుపల్లిలోని జలగం వెంగళరావు ఐటిఐ కళాశాలకు చెందిన నిర్వాహకులు మహదేవ మాధవాచారి కుమరుడు మహదేవ సంధీప్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన విషయాన్ని తెలుసుకున్న ప్రముఖ వైద్యులు మట్టా దయానంద్ మంగళవారం నాగుపల్లిలో నివాసం ఉంటున్న మాధవాచారి స్వగృహానికి వెళ్లి డాక్టర్ మట్టా సంధీప్ ఆరో గ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. త్వరగా కోల్కోవాలని ఆకాక్షించారు. మట్టా వెంట మాజీ ఎంపీపీ చల్లారి వెంకటేశ్వరరావు, కిలారి వెంకటేశ్వరరావు, దొడ్డా శ్రీనివాసరావు, ఇమ్మనేని ప్రసాద్‌రావు తదితరులున్నారు.



## వీవోఏలకు కనీస వేతనం రూ. 26వేలు అమలు చేయాలి



**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 18, ప్రభాతవార్త :**
మండల పరిధిలోని గ్రామాల్లో పనిచేస్తున్న వీవోఏలు సమ్మెకు దిగుతున్నట్లు మంగళవారం ఏపీఎం అలివేలు మంగకు సమ్మె నోటీసును అందించారు. ఈ సందర్భంగా వీవోఏలు మాట్లాడుతూ.... తెలంగాణ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు ఎన్నికల ముందు వీవోఏలకి రూ. 10వేలు అందిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచే ఇంత వరకు ఏలాంటి వేతనాలు పెంచలేదని రూ. 3,900లకు వీవోఏలు పనిచేస్తున్నారని, కనీస వేతనం రూ. 26వేలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం 17వ తేదీ నుండి రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెకు దిగినట్లు వీవోఏల మిత్ర సంఘాలు ప్రకటించగా 18వ తేదీన తిరుమలాయపాలెం మండల వ్యాప్తంగా పని చేస్తున్న వీవోఏలు సమ్మె నోటీసును ఏపీఎం అలివేలు మంగకు అందించారు. వీవోఏలకు అన్ని కార్మిక సంఘాలు మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీవోఏలు ఆరుణ, విజయలక్ష్మీ, కుసుమ, ఉమా, వసంత, ధనలక్ష్మీ, రాంబాయి తదితరులు పాల్గొన్నారు.

## ముస్లీం సోదరులకు దుస్తులు పంపిణీ



**ముదిగొండ, ఏప్రిల్ 18, ప్రభాతవార్త :**
రంజాన్ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఉచితంగా పేద ముస్లీ సోదరులకు దుస్తులు పంపిణీ చేయడం జరుగుతుంది. ఈ సందర్భంగా దుస్తులను మంగళవారం స్దానిక తహాశీల్దార్ కార్యాలయంలో ఎంపీపీ సామినేని హరిప్రసాద్, తహాశీల్దార్ శిరీష, ముదిగొండ సర్పంచ్ మందారపు లక్ష్మీ, వెంకన్నల చేతుల మీదుగా ఆయా గ్రామాల ముస్లీం పెద్దలకు దుస్తులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పసుపులేటి దుర్గ, నాయబ్, తహాశీల్దార్ కర్ణకర్, ఆర్ఐ వహిదా, ముస్లీం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఇచ్చిన మాట నిలుపుకోవాలి

**మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్18, ప్రభాతవార్త**
గ్రామపంచాయతీ అధికారులుగా నియమించే క్రమంలోప్రభుత్వం జూనియర్ కార్యదర్శులకు ఇచ్చిన మాటనునిలుపుకోవాలని గ్రామపం చాయ తీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షుడు సుందర్‌నాయక్ అన్నారు. మంగళవారం నల్లబ్యాడ్జిలు ధరిస్తూ విదులకు హాజరై నిరసన వ్యక్తం చేశారు. కార్యదర్శులను రెగ్యులరైజేషన్ చేయకుండా తత్సారం చేస్తుందని, ఇప్పటికైనా ప్రభుత్వంకార్యదర్శులసమస్యను పరిష్కరించాలన్నారు.




## ఎన్నికలలో పాలేరులో బిజేపి గెలుపు ఖాయం



**నేలకొండపల్లి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:**
రాబోయే ఎన్నికలలో పాలేరు అసెంబ్లీ నియోజకవర్గంలో బిజేపి పార్టీ గెలుపు ఖాయమని బిజేపి రాష్ట్ర నాయకుడు యడ్ల అశోకరెడ్డి వెల్లడించారు. మంగళవారం మండలంలోని వివిధ గ్రామాలలో ఆయన పర్యటించారు. యడ్ల అశోకరెడ్డిని బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవికుమార్ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఆయా గ్రామాలలో సంస్దారంగా బిజేపి పార్టీ ముఖ్యనాయకులతో ఆయన సమావేశమైనారు. గ్రామాలలో బిజేపి పార్టీని బలోపేతం చేసేందుకు ఆయన పలు సూచనలు చేసారు. కేంద్ర బిజేపి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను బిజేపి శ్రేణులు విస్తృతంగా ప్రచారం చేస్తూ ప్రజలలోకి తీసుకు వెళ్ళి చైతన్యపర్చాలని ఆయన చెప్పారు. గతంలో కాంగ్రేస్, కమ్యునిస్టు, తెరాస పార్టీలను పాలేరు నియోజకవర్గం ప్రజలు గెలిపించి మోసపోయారని ఆయన అన్నారు. మళ్ళీ మరొక సారి ప్రజలు మోసపోరని ఆయన చెప్పారు. పాలేరు నియోజకవర్గం ప్రజలు చైతన్యవంతులని ఆయన చెప్పారు. రాబోయే ఎన్నికలలో పాలేరు అసెంబ్లీనియోజకవర్గంలో బిజేపి అభ్యర్దికి అవకాశం ఇచ్చి ఆదరించి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవికుమార్, బిజేపి కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షుడు చావా కిరణ్, మండల బిజేపి నాయకలు నున్నా వెంకటేశ్వర్లు, కొమ్మినేని హనుమంతరావు, తన్నీరు శ్రీనివాసరావు, ఇస్లావత్ నాగేశ్వరరావు, మద్ది శ్రీనివాసరావు, గోపి, వీరబాబు, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నేటి ప్రజాపోరు యాత్రను జయప్రదం చేయండి

**నేలకొండపల్లి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:**



ఈ నెల 19వ తేదీన నేలకొండపలి మండలంలోకి ప్రవేశిస్తున్న సిపిఐ ప్రజాపోరు యాత్రను జయప్రదం చేయాలని సిపిఐ మండల సహయ కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు వెల్లడించారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ దేశ సమగ్రత, సమైఖ్యత కోసం, ప్రభుత్వాల హమీలు అమలు కోసం, సమస్యల పరిష్కారమే ధ్యేయంగా, జిల్లా సమ గ్రాభివృద్ధే లక్ష్యంగా సిపిఐ పార్టీ చేపట్టిన ప్రజాపోరు యాత్ర చేస్తున్నదని ఆయన చెప్పారు. ఈ నెల 14వ తేదీన సత్తుపల్లిలో ప్రారంభమైన ప్రజాపోరు యాత్ర బుధవారం 10గంటలకు నేలకొండపలి మండలంలోకి ప్రవేశిస్తుందని ఆయన చెప్పారు. స్దానిక పిఎస్సార్ సెంటర్ నందు మధ్యాహ్నాం 12గంటలకు సిపిఐ ప్రజాపోరు యాత్ర బహిరంగసభ జరుగుతుందని ఆయన చెప్పారు. ఈ బహిరంగసభలో రాష్ట్ర, జిల్లా నాయకులు ప్రసంగిస్తారని చెప్పారు. ఈ బహిరంగసభకు సిపిఐ శ్రేణులు, రైతులు, కార్మికులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## మొక్కజొన్న వ్యర్థాలను కాల్చొద్దు : ఏవో రాధా

**ముదిగొండ, ఏప్రిల్ 18, ప్రభాతవార్త :**



మొక్కజొన్న పంట కోత తర్వాత మిగిలిన దంటును చాలా మంది రైతులు అవగాహన లేక కాల్చుతున్నారని, అది సరైన పద్దతి కాదని మండల వ్యవసాయాధికారిని రాధా మంగళవారం తెలిపారు. ఈ సందర్బంగా మొక్కజొన్న పంట వ్యర్థాలను (మొక్కజొన్న దంటు) కాల్చడం వలన పంటకు ఉపయోగపడే భూమిలో ఉన్న మిత్ర పరుగులు చనిపోతాయని, అలాగే గాలి కాలుష్యం పెరగడంతో పాటు పక్కన పొలాలకు ప్రమాదవశాత్తు మండలు వ్యాపించడం వలన పంట నష్టం జరిగే అవకాశం ఉంటుందన్నారు. అనంతరం వ్యర్థాలను కాల్చకుండా దుక్కిలో కలయదున్నడం వల్ల ఎరువుగా మారి పంటకు ఉపయోగపడుతుందని రైతులకు తెలిపారు.

### పాఠశాలలను ఆకస్మీకంగా సందర్శించిన

# జిల్లా ఎకాడమిక్ మోనిటరింగ్ ఆఫీసర్

### విద్యార్థుల ప్రగతి...ఉపాధ్యాయుల బోధన పట్ల సంతృప్తి

**కామేపల్లి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:**
జిల్లా ఎకాడమిక్ మోనిటరింగ్ ఆఫీసర్ కె.రవికుమార్ కామేపల్లి మండలం రామకృష్ణాపురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, ఊట్కూరు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను మంగళవారం ఆకస్మీకంగా సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రగతి, విద్యార్థులు పరీక్షలు ఏలా రాశారు...? ఉపాధ్యాయులు ఏ రకంగా పరీక్ష పేపర్ల దిద్ది మార్కులు నమోదు



చేశారనే విషయాన్ని పరిశీలించి పలు సలహాలు, సూచనలు చేశారు. విద్యార్థుల ప్రగతి, ఉపాధ్యాయుల భోధన పట్ల సంతృప్తిని వ్యక్తం



చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి కొత్తపల్లి వెంకటేశ్వర్లు, సీఆర్పీ, ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రత్నకిరణ్, వి.శ్యాంసుందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 60 సంవత్సరాలు దాటిన రైతుకి నెలకు రూ.10వేలు పెన్షన్ ఇవ్వాలి

**కామేపల్లి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:**
ఆరుగాలం కష్టపడి ప్రజలకు ఆహారంను అందిస్తున్న రైతులకు 60సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్క అన్నదాతకు నెలకు రూ.10వేలు పెన్షన్ పథకాన్ని వర్తింపచేయాలని కామేపల్లి మండలం పండితాపురంలో మంగళవారం జరిగిన ఖమ్మం డివిజన్ స్థాయి ఏఐపికెఎంఎస్ నిర్మాణ జనరల్ బాడీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. అఖిల భారత ప్రగతి శీల రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మలిది నాగేశ్వరరావు, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బందెల వెంకయ్యలు ఈ సందర్భంగా మాట్లాడుతూ సంవత్సరానికి 200రోజులు పని కల్పించి రోజుకు రూ.600లు చొప్పున ఉపాధి కూలీలకు వేతనాన్ని చెల్లించాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాల మూలంగా రైతాంగం నిరంతరం అప్పుల పాలైతున్నారని, ఎరువులు, విత్తనాలు సబ్సిడీ ఎత్తివేసి రైతాంగానిపై అదనపు భారాలు మోపుతున్నారని వారన్నారు. రైతుబంధు ఇచ్చి రైతులకు సర్వం చేస్తున్నామన్నట్లు కేసీఆర్ మాట్లాడుతున్నారని, కానీ క్షేత్రస్దాయిలో పంటల భీమా సమగ్రంగా అమలు చేయకపోవడం కారణంగా ప్రకృతి వైపరీత్యాలకు రైతులు



నష్టపోతున్న వారు అన్నారు. తక్షణమే క్షేత్రస్దాయిలోనే పంటల భీమా పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు. పెట్టుబడుదారులు ఉత్పత్తి చేసిన ప్రతి వస్తువుపై వారే ధర నిర్ణయించుకున్నప్పటికి రైతాంగం పండించిన పంటలకు ధరను నిర్ణయించుకునై అధికారం రైతాంగానికి లేకుండా పాలకులు చేస్తున్నారని వారు విమర్శించారు. కనీసం మద్దతు ధర చట్టాన్ని తీసుకొచ్చి రైతులు మరింత అప్పుల పాలు కాకుండా కాపాడాలని కోరారు. అఖిల భారత ప్రగతి శీల రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఆవుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... ధరణి సమస్యల కారణంగా అనేక మంది రైతులకు న్యాయంగా అందాల్సిన ప్రభుత్వ సహకారం అందుకుండా పోతుందని పోతుందన్నారు. ధరణిలో వారసత్వంగా వచ్చిన భూముల సైతం హక్కు కోల్పోయారని ఇద్దరనీయ సమస్యలను రైతులు సతమతం




అవుతున్నారని ఈ సమస్యల పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. పోడు భూములకు పట్టాలిస్తామన్న ముఖ్యమంత్రి రోజులు గడుపుతున్నారని విమర్శించారు. ఈ సమావేశంలో సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా ఖమ్మం డివిజన్ కార్యదర్శి ఆవుల అశోక్, నాయకులు మంగతాయి, లక్ష్మణ్, ఎన్‌వి రాకేష్, గుమ్మడి సందీప్‌లు ప్రసంగించారు.

**- నూతన కార్యవర్గం....**

అఖిల భారత రైతు కూలీ సంఘాన్ని అఖిల భారత ప్రగతి శీల రైతు సంఘం, డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులుగా స్వర్ణప్ప లక్ష్మీనరసు, ధరావత్ లక్ష్మణులు ఎన్నుకోగా, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు డివిజన్ అధ్యక్షుడుగా కూరాకుల నర్సయ్య, ప్రధాన కార్యదర్శిగా కేలోత్ పాపారావును ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో చల్లా రాజు, దాసు నాగరాజు, బీరెడ్డి, రాము, కిషన్, చారి తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ పాఠశాలకు అంతర్జాతీయ గుర్తింపు

**-అంతర్జాతీయ యూనిసెఫ్ బుక్ 2023లో ప్రభుత్వ పాఠశాలకు చోటు**
**-బండారిగూడెం ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించిన యూనిసెఫ్ బృందం**
**-యూనిసెఫ్ పుస్తకంలో చోటు కల్పించామంటూ అధికారికంగా ప్రకటన**



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**
ఏజెన్సీ ప్రాంతంలోని మారుమూల గ్రామంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలకు అంతర్జాతీయ గుర్తింపు లభించింది. భద్రాచలం ఏజెన్సీ దుమ్ముగూడెం మండలంలోని బండారుగూడెం ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల అంతర్జాతీయ యూనిసెఫ్ బుక్ 2023 పుస్తకంలో స్థానం సంపాదించింది. ఈ మేరకు యూనిసెఫ్ ప్రతినిధి శ్రేయాస్ సజీవన్ బృందం మంగళవారం బండారుగూడెం ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించారు. ఇటీవల బండారుగూడెం ప్రాథమికోన్నత పాఠశాల జాతీయ స్థాయిలో గుర్తింపు పొందింది. ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులు విద్యనభ్యసించేందుకు అనేక సౌకర్యాలు పాఠశాలలో వివిధ స్వచ్ఛంద సంస్థలు, ప్రజాప్రతినిధుల సహకారంతో పాఠశాల హెచ్.ఎం.బెక్కంటి శ్రీనివాసరావు ఆద్వర్యంలో విద్యార్థులకు కల్పించారు. దీంతో జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి అవార్డులను సైతం పాఠశాల దక్కించుకుని జాతీయ స్థాయిలో గుర్తింపు పొందింది. ఈ విషయం తెలుసుకున్న యూనిసెఫ్ కేంద్ర ప్రభుత్వ సహకారంతో 2023లో యూనిసెఫ్ పుస్తకంలో ముద్రించే క్లీన్ అండ్ గ్రీన్ అండ్ ఎకో ఫ్రెండ్లీ ప్రాక్టిసెస్ విభాగంలోని తెలంగాణ రాష్ట్రంలో ఉన్న దుమ్ముగూడెం మండలం బండారుగూడెం గ్రామంలో ఉన్న ప్రాథమికోన్నత పాఠశాలకు పుస్తకంలో స్థానం కల్పించింది. పాఠశాలను సందర్శించిన యూనిసెఫ్ బృందం పాఠశాల పరిస్థితులను స్థితిగతులను పరిశీలించి విద్యార్థులతో ముఖాముఖి, గ్రామసర్పంచ్ విద్యకమిటీ చైర్మన్ గ్రామస్తులతో సమావేశమై విద్యార్థులకు అందుతున్న విద్య, తదితర అంశాలపై చర్చించారు. ఈ యూనిసెఫ్ బుక్‌లో చోటును కల్పించినట్లు పరిశీలనకు వచ్చిన బృందం, పాఠశాల హెచ్‌ఎం, సిబ్బందికి, గ్రామస్తులకు తెలిపారు.

**-అంతర్జాతీయ గుర్తింపు పొందడం ఆనందించదగ్గ విషయం ..**

ఏజెన్సీలోని మారుమూల గ్రామంలో ఉన్న బండారుగూడెం ప్రాథమికోన్నత పాఠశాల అంతర్జాతీయ గుర్తింపును పొంది యూనిసెఫ్ 2023వ బుక్‌లో స్థానం పొందడం గ్రామస్తులకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని, పాఠశాల ఈ గుర్తింపును పొందడానికి హెచ్.ఎం బెక్కంటి శ్రీనివాసరావు కృషి ఎంతో ఉందని గ్రామపంచాయతీ సర్పంచ్ కాటిబోయిన చిన్నవెంకటేశ్వర్లు, విద్యకమిటీ చైర్మన్ కుంజా నాగేశ్వరరావులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మన ఊరు మన బడి అసిస్టెంట్ ఇంజనీర్ వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు





ఏ.వీ.సీతారాం, పలువురు గ్రామస్తులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.




## వివిధ సంస్థలలో నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తున్నాం

**-ఐటిడిఏ ఏపీవో డేవిడ్‌రాజ్**

**భద్రాచలం, ప్రభాతవార్త :**
నిరుద్యోగులైన గిరిజన యువతకు ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో ఉద్యోగ భద్రత కల్పించి వారికి వైటిసి ద్వారా ప్రత్యేక శిక్షణ ఇచ్చి, వారు స్వతహాగా జీవించడానికి, జీవనోపాధి కల్పించడానికి ఐటీడీఏ ద్వారా వివిధ సంస్థలలో ఉద్యోగం కల్పించడం జరుగుతుందని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి(జనరల్) డేవిడ్ రాజ్ అన్నారు. మంగళవారం ఇల్లందులోని వైటీసీలో ఐటీడీఏ ద్వారా నిర్వహించిన జాబ్ మేళాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన గిరిజన నిరుద్యోగ యువతను వివిధ కంపెనీల ప్రతినిధుల సమక్షంలో వారి అర్హతలను బట్టి ప్రైవేటు రంగాలలో ఉద్యోగాలు ఇప్పించి వారి జీవనోపాధికి ఉపాధి అవకాశాలు కల్పించడం జరిగిందని అన్నారు. మంగళవారం నిర్వహించిన జాబ్ మేళాలో వివిధ మండలాల నుండి 170 మంది గిరిజేన యువతీ, యువకులు హాజరయ్యారని, వారి విద్యార్హతను బట్టి వారిని ఎంపిక చేసి వివిధ ప్రైవేట్ కంపెనీలలో వారికి ఉద్యోగాలు కల్పించడం జరిగిందని అన్నారు. సన్ షైన్ హెల్త్ కేర్ కంపెనీలో నర్సులుగా పనిచేయడానికి 15 మంది యువతులను ఎంపిక చేయడం జరిగిందని, ఫ్లిప్ కార్ట్ కంపెనీలో డెలివరీ బాయ్స్‌గా పదిమంది యువకులు, అదిలే సెక్యూరిటీ శంషాబాద్ ఎయిర్పోర్ట్‌లో పనిచేయడానికి ఐదుగురు, సీఎం వీటీ, హెచ్‌ఎంవి కంపెనీలలో డ్రైవర్లుగా 15 మంది, దివ్య శక్తి పేపర్ ఫ్యాక్టరీలో టెక్నికల్, నాన్ టెక్నికల్ పోస్టులతో 34 మందిని ఎంపిక చేసి వారికి జీవనోపాధి పెంపొందించుకోవడానికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జాబ్ జిల్లా మేనేజర్ హరికృష్ణ, కంపెనీ ప్రతినిధులు కిరణ్‌కుమార్, నాయుడు, జ్ఞాన కీర్తన, నరేష్, వంశి, సిబ్బంది అనసూర్య, రామకృష్ణ, నాగమణి, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ ప్రాంత వాసులకు మార్ట్‌గేజ్‌లోన్‌లు వచ్చేలా చర్యలు తీసుకోవాలి

**తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ కార్యదర్శి నవీన్ మిట్టల్‌తో ఫోన్‌లో మాట్లాడిన మాజీ మంత్రి తుమ్మల**

**ఖమ్మం,ప్రభాతవార్త :**



ఏజెన్సీ ప్రాంత రైతులు గత రెండు సంవత్సరాలుగా మార్ట్ గేజ్‌లోన్‌లు రావడం లేదని, లోన్‌లు రాక రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ కార్యదర్శి నవీన్ మిట్టల్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయమై బాధిత రైతులు తుమ్మలకు విన్నవించుకోగా ఫోన్‌లో రెవెన్యూ కార్యదర్శితో మాట్లాడారు. సమస్యలను వివరించి పరిష్కరించాలని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ డీసీసీ బ్యాంకు అధికారులకు తగు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. వెంటనే స్పందించిన తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ కార్యదర్శి నవీన్ మిట్టల్ రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, మార్ట్ గేజ్‌లోన్‌లు వచ్చేలా తగు చర్యలు తీసుకుంటామని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ మరియు డీసీసీ బ్యాంకు అధికారులకు తగు ఆదేశాలు జారీ చేస్తామన్నారు.

# కాలేజీ సొమ్మును కాజేసిన ప్రిన్సిపాల్‌పై కేసు నమోదు

**కొత్తగూడెం క్రైం, ఏప్రిల్ 18 – ప్రభాతవార్త:**
లక్ష్మీదేవిపల్లి మండలంలోని శ్రీమాన్విత డిగ్రీ కాలేజీ కరస్పాండెంట్ అండ్ సెక్రటరీ సీహెచ్ సుబ్బారావు చేసిన ఫిర్యాదు మేరకు మొత్తం ఎనిమిది మందిపై లక్ష్మీదేవిపల్లి పోలీసులు కేసులు నమోదు చేశారు. కేసు వివరాలిలా ఉన్నాయి... కళాశాల కరస్పాండెంట్ అయిన సుబ్బారావు,కొందరు కలిసి శ్రీ వెంకటసాయి ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు 2011లో శ్రీ మాన్విత డిగ్రీ కాలేజీని నిర్వహిస్తున్నారు. తన వయస్సు రీత్యా కొంచెం అనారోగ్యంగా ఉండటంతో సదరు సంస్థను నిర్వహించేందుకు 2017-18 నుంచి పి.శివప్రసాద్‌ను ప్రిన్సిపాల్‌గా నియమించి అతనికి నిర్వహణ బాధ్యతలు అప్పగించారు. కొంత కాలం అన్ని సజావుగానే ఉన్నాయి. ఇదిఆ ఉండగా ప్రిన్సిపాల్ శివ ప్రసాద్ తనకు హైదరాబాద్ నివాసియైన ఎం.కృష్ణారెడ్డి, అతని భార్య భవానిలు రూ.17.10 లక్షలు అప్పుగా ఇసూనత మన కాలేజీ అకౌంట్‌లో వేశారని తనన్ను నమ్మించి మోసపూరితంగా కాలేజీ సొమ్మును తన సొంతంగా వాడుకున్నాడు. కళాశాలలో తాను బీరువాలో భద్రపర్చిన చెక్‌బుక్‌లో నుంచి కొన్ని చెక్కులను దొంగిలించి నా సంతకం ఫోర్జరీ చేసి చెక్కు నంబర్ 401104ను ఉపయోగించి రూ.8.55 లక్షలు తన ఎస్‌బీఐ ఖాతాలోకి ట్రాన్స్‌ఫర్ చేసుకున్నాడు. విషయం తెలుసుకొని తాను వెంటనే మిగతా చెక్కులను డ్రా చేయకుండా బ్యాంకు మేనేజర్‌కు తెలిపి నివారించడమైంది. తమ కళాశాల బ్యాంకు ఖాతా కొత్తగూడెం ఐవోబీలో కొనసాగుతుండగా, మాకు ఎవరికీ తెలియకుండా ఏపీజీవీబీ బ్యాంకు, లక్ష్మీదేవిపల్లి బ్రాంచి అధికారులతో కుమ్మక్కై మా కళాశాల పేరు మీద అకౌంట్ నంబర్ 731761121652 ఖాతా తెరిచి సుమారు రూ.40 లక్షలు కళాశాల సొమ్మును తన సొంత అవసరాలకు ఉపయోగించుకున్నాడు. ఇలా మొత్తంగా రూ.65.65 లక్షలు సొమ్మును వినియోగించుకున్నాడు. ఈ విషయంపై సదరు కరస్పాండెంట్ ఫిర్యాదు చేయగా ఇందులో మొత్తం ఎనిమిది మందిపై కేసులు నమోదు చేశారు. ఏ1గా శివప్రసాద్, ఏ2గా కనకరాజు, ఏ3గా మాధవి, ఏ4గా స్వప్న, ఏ5గా శిరీష, ఏ6గా శ్రీనివాస్, ఏ7గా హాతీరాం, ఏ8గా పద్మజలపై కేసులు నమోదు చేశారు.

## మావోయిస్టు డిప్యూటీ కమాండర్ సభ్యురాలు అరెస్టు

**- వివరాలు వెల్లడించిన ఎస్పీ వినీత్**

**కొత్తగూడెం క్రైం, ఏప్రిల్ 18 – ప్రభాతవార్త:**



భద్రాచలం శివారు ప్రాంతంలో భద్రాచలం పోలీసులు, 81 బెటాలియన్, 141 బెటాలియన్ సీఆర్‌పీఎఫ్ సిబ్బంది కలిసి సంయుక్తంగా నిర్వహించిన వాహన తనిఖీల్లో ఇదనదరు అనుమానితులను విచారించగా వారు నిషేదిత సీపీఐ మావోయిస్టు పార్టీ ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం వెస్ట్ బస్తర్, దర్బా డివిజన్ ఏసీఎం, దుమామ్ ఎల్‌వోఎస్ కమాండర్, స్త్రీ దుమామ్ ఎల్‌వోఎస్ డిపూనయటీ కమాండర్‌గా నిర్ధారణ అయింది. వారిలో ఛత్తీస్‌గఢ్ సుక్మాజిల్లా జైగురుగొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని కుంజ ఉంగళ్ అలియాస్ ప్రదీప్, అలియాస్ విజ్జల్, సుక్మాజిల్లా దోళరాజ్ గ్రామానికి చెందిన ప్రదీప్ భార్య ముసికి రాజెలు ఉన్నట్లు గుర్తించారు. ఈ సందర్భంగా ఎస్పీ వినీత్ వివరాలను వెల్లడించారు. 2009వ సంవత్సరం వరకు పూర్తి స్థాయి మావోయిస్టు సభ్యునిగా తదుపరి వెస్ట్ బస్తర్, దర్బార్ డివిజన్, దుమామ్ ఎల్‌వోఎస్ కమాండర్‌గా ఎదిగాడని, ప్రదీప్ అప్పటి నుంచి ఇప్పటి వరకు అనేక విధ్వంసకర సంఘటనల్లో పాల్గొన్నాడని అన్నారు. నిషేదిత సీపీఐ మావోయిస్టు పార్టీకి ప్రత్యక్షంగా కానీ, పరోక్షంగా కానీ సహకరిస్తూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ అమాయకపు ఆదివాసీ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తూ ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధిని అడ్డుకునే వారిపై చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు.